# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 123, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం -23 - జూలై - 2025


## ధన్‌ఖడ్ రాజీనామా.. ప్రధాని మోదీ ఏమన్నారంటే..!




అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్

ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమేనంటూ రాజీనామా లేఖ

ఆయన రాజీనామాను తాజాగా ఆమోదించిన రాష్ట్రపతి




నితీశ్ కుమార్‌ను తప్పించడానికే


## ధన్‌ఖడ్ రాజీనామా: ఆర్జేడీ

సొంత పార్టీ నేతను సీఎం సీట్లో కూర్చోబెట్టాలని బీజేపీ భావిస్తోందని వ్యాఖ్య

అసెంబ్లీ ఎన్నికలకు ముందే ప్రణాళికతో ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించిందన్న ఆర్జేడీ

# ధన్‌ఖడ్ రాజీనామా..
# కారణాలు అవేనా..?

## నీతీశ్ కుమార్ కోసమే..?
## అవమానంగా భావించారా..?




- ఉపరాష్ట్రపతిగా ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ రాజీనామా చేస్తూ జగదీప్ ధన్‌ఖడ్ తీసుకున్న అనూహ్య నిర్ణయం
- దేశ రాజకీయాల్లో సంచలనం
- అనారోగ్య కారణాలతోనే రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నప్పటికీ విపక్షాలు మాత్రం అనుమానాలు వ్యక్తం
- ఈ వ్యవహారంపై అధికార కూటమి నేతలు మౌనం

ఢిల్లీ: ఉపరాష్ట్రపతిగా ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ రాజీనామా చేస్తూ జగదీప్ ధన్‌ఖడ్ తీసుకున్న అనూహ్య నిర్ణయం దేశ రాజకీయాల్లో సంచలనం రేపింది. అనారోగ్య కారణాలతోనే రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నప్పటికీ విపక్షాలు మాత్రం అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ వ్యవహారంపై అధికార కూటమి నేతలు మౌనం వహించగా.. ప్రధాని సహా పలువురు ఇప్పుడిప్పుడే స్పందిస్తున్నారు. ఈ క్రమంలోనే ఉపరాష్ట్రపతి పదవి నుంచి వైదొలగడంపై పలు విశ్లేషణలు తెరమీదకు వచ్చాయి.

నీతీశ్ కుమార్ కోసమే..?




తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం దాశరథి కృష్ణమాచార్య

కవిగా, రచయితగా.. తన రచనలతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన దాశరథి శతజయంతి

"నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగించి ధిక్కార స్వరం వినిపించిన వైతాళికుడు

## రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు




ఢిల్లీకి వెళ్లడంలో అర్ధ సెంచరీ సాధించారన్న కవిత

బీసీ రిజర్వేషన్లపై జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆగ్రహం




## బీసీ సంఘాలు బీజేపీ నిజస్వరూపం తెలుసుకోండి

- రిజర్వేషన్ విషయంలో బీసీ సంఘాలు బీజేపీ నిజస్వరూపం తెలుసుకోవాలి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమే.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో జరిగింది

2లో

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్

2018-2019 సంవత్సరానికి గానూ రూ.199.5 కోట్ల ట్యాక్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలి




ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రిబ్యూనల్ కాంగ్రెస్ విజ్ఞప్తిని తిరస్కరించింది

ట్యాక్స్ చట్టంలోని సెక్షన్ 13ఏను ఉల్లంఘించినట్లే అవుతుందని స్పష్టం

రాజకీయ పార్టీలు మినహాయింపులు పొందాలంటే కఠినమైన నిబంధనలు పాటించాలి




- భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ
- కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- వెల్లడించిన వాతావరణ శాఖ సంచాలకురాలు

## జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సరిహద్దులు నిర్ణయించాలి




అమరావతి: ఏపీలో జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దుల పేర్లు మార్పులు చేర్పుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వీటిపై అధ్యయనం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో సభ్యులుగా ఏడుగురు మిగతా.. 2లో


## ఏపీలో పీ4పై ప్రత్యేక సర్వే..
# ఆగస్టు 5 వరకు అధ్యయనం..!

12 ప్రశ్నలతో సర్వే నిర్వహించడానికి సిద్ధం

గ్రామ వార్డు, సచివాలయ పరిధిలో సర్వే

ఎన్ని ఆస్తులు ఉన్నాయి, ప్రభుత్వం ఇస్తున్న పథకాల వివరాలపై ఆరా తీసే ఛాన్స్

ప్రత్యేక యాప్ సహాయంతో ఏపీ సర్కార్ సర్వే




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పీ4 కార్యక్రమంపై ప్రత్యేక సర్వే చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 12 ప్రశ్నలతో సర్వే నిర్వహించడానికి సిద్ధం అవుతుంది. గ్రామ వార్డు, సచివాలయ పరిధిలో సర్వే జరగనుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు.. ఇతర ప్రాంతాల్లో ఎవరున్నారు అనే అంశంపై సర్వే చేయనున్నారు. ఎన్ని ఆస్తులు ఉన్నాయి, ప్రభుత్వం ఇస్తున్న పథకాల వివరాలపై ఆరా తీసే ఛాన్స్ ఉంది. కారు ఉందా, బైక్, టీవీ, ఫ్రిజ్, భూమి ఉన్నాయా అనే ప్రశ్నలు సర్వేలో అడగనున్నారు. అలాగే, ప్రత్యేక యాప్ సహాయంతో ఏపీ సర్కార్ సర్వే చేస్తుంది. భవిష్యత్ లో ఉద్యోగం కావాలా, బ్యాంక్ లోన్ కావాలా లేదా బిజినెస్ పెట్టుకుంటారా అంటూ ఇలా వివిధ ప్రశ్నలపై సర్వే చేయనున్నారు. వ్యవసాయ రుణాలు, ఆదాయ అభివృద్ధి కోసం ఏం కావాలి అనే అంశంపై కూడా ప్రశ్నించనున్నారు. వచ్చే నెల 5వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్న ప్రభుత్వం.. ఆగస్ట్ 15వ తేదీ వరకు బంగారు కుటుంబాల వివరాలను ఏపీ ప్రభుత్వం ప్రకటించనుంది.




## మంత్రివర్గ ఉప సంఘంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

- అమరావతి రెండో దశ భూసమీకరణపై మంత్రి నారాయణ ఏమన్నారంటే..?
- వచ్చే క్యాబినెట్ సమావేశంలో దీనిపై చర్చిస్తామన్న మంత్రి
- సీఎం చంద్రబాబు సూచనల మేరకు తుది నిర్ణయం ప్రకటిస్తామన్న మంత్రి నారాయణ

ధన్‌ఖడ్ రాజీనామాపై స్పందించిన

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై 'ఎక్స్' వేదికగా పవన్ స్పెషల్ పోస్టు




రాజ్యాంగ విలువలను కాపాడారంటూ పొగడ్తలు

నిష్పాక్షికత, నిబద్ధతతో బాధ్యతలు నిర్వహించారన్న జనసేనాని


## తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ బోర్డు సమావేశం




మీడియాకు వివరాలు తెలిపిన టీటీడీ చైర్మన్, ఈవో

భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం

ఒంటిమిట్ట రామాలయంలో అన్న ప్రసాదాల కోసం రూ.4.35 కోట్లు




## ఎస్ఐఆర్‌పై వివరణ ఇచ్చిన ఎన్నికల సంఘం

- ఎస్ఐఆర్ నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించడం కోసమేనన్న ఈసీ
- సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన ఈసీ
- ఎస్ఐఆర్‌ను కొన్ని మీడియా సంస్థలు తప్పుగా చిత్రీకరిస్తున్నాయన్న ఈసీ

# ధన్‌ఖడ్ రాజీనామా.. ప్రధాని మోదీ ఏమన్నారంటే..!

ఢిల్లీ: ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం రాత్రి రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి తాజాగా ఆమోదించారు. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో దేశానికి సేవ చేసేందుకు ధన్‌ఖడ్‌కు అనేక అవకాశాలు లభించాయని తెలిపారు. ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రధాని మోదీ స్పెషల్ పోస్టు పెట్టారు. కాగా, ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఎ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. ఇదిలాఉంటే... మరో రెండు సంవత్సరాలు పదవీకాలం ఉండగానే జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చకు దారితీసింది. 2022లో ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా ఆయన రికార్డులకెక్కారు.

## నితీశ్ కుమార్‌ను తప్పించడానికే ధన్‌ఖడ్ రాజీనామా: ఆర్జేడీ

బీహార్: బీహార్‌లో నితీశ్ కుమార్‌ను తప్పించి సొంత పార్టీ నేతను ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టాలని బీజేపీ భావిస్తోందని, అందుకే జగదీప్ ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించిందని ఆర్జేడీ ఆరోపించింది. ఉపరాష్ట్రపతి పదవికి ధన్‌ఖడ్ నిన్న రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ రాజీనామాపై విపక్షాలు భిన్నంగా స్పందిస్తున్నాయి. నితీశ్ కుమార్‌ను అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే మార్చడానికి వీలుగా ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించారని ఆర్జేడీ చీఫ్ విప్ అక్తారుల్ ఇస్లాం షాహిన్ అన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఖాయం కావడంతో వారిలో నిరాశ పెరిగిపోయిందని అన్నారు. చాలా కాలం క్రితం ఒక సీనియర్ బీజేపీ నాయకుడు నితీశ్‌ను తప్పించేందుకు మద్దతు పలికారని గుర్తు చేశారు. కేంద్ర మాజీ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే మరో అడుగు ముందుకేసి నితీశ్ కుమార్‌ను ఉపప్రధాని చేయాలని సూచించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాలో బీజేపీ కుట్ర ఉందని తేలిందని వ్యాఖ్యానించారు. నితీశ్ కుమార్‌కు ఉప రాష్ట్రపతి వంటి అప్రధాన్య పోస్టు ఇచ్చి తప్పించాలని చూస్తోందని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను బీహార్ రాష్ట్ర మంత్రి శ్రవణ్ కుమార్ తోసిపుచ్చారు. నితీశ్ కుమార్ బీహార్‌ను వీడబోరని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమిని విజయబాటలో నడిపించి బీహార్ ప్రజలకు సేవ చేస్తారని అన్నారు. నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు.

## బీసీ సంఘాలు బీజేపీ నిజస్వరూపం తెలుసుకోండి

హైదరాబాద్ : రిజర్వేషన్ విషయంలో బీసీ సంఘాలు బీజేపీ నిజస్వరూపం తెలుసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఉదయం ఇక్కడ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం అంటున్నారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమే.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో జరిగిందని ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే ఎందుకు రిజర్వేషన్లు అమలు కావో చూస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రస్తుత ముఖ్యమంత్రి రెడ్డి, డిప్యూటీ సీఎం ఎస్సీ, పీసీసీ అధ్యక్షుడు బీసీలకు చెందిన వారు ఉన్నారని చెప్పారు.

సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పిందని

సుప్రీంకోర్టులో ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పిందని, రాష్ట్రాల దగ్గర ప్రామాణికమైన సమాచారం ఉంటే.. ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు సూచించిందని పొన్నం గుర్తు చేశారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి కేబినెట్ ఆమోదం, శాసనసభ ఆమోదం, గవర్నర్ ఆమోదంతో ఢిల్లీలో ఉందన్నారు. ఇక నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వం అని అన్నారు. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలోని అన్ని బీసీ వర్గాలు, కుల సంఘాలు బీజేపీ నిజస్వరూపాన్ని గమనించి రిజర్వేషన్లు ప్రక్రియను కాపాడుకునే దానిలో ముందుండాలని కోరారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిందే అని డిమాండ్ చేశారు.

## భారీ వర్షాలు.. తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో హైదరాబాద్ నగరంతో సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు.


## మంత్రివర్గ ఉప సంఘంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

అమరావతి: అమరావతి రెండో దశ భూ సమీకరణపై మంత్రివర్గ ఉప సంఘంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపుల కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘమే దీనిపైనా చర్చిస్తుందని, ఆ నిర్ణయాన్ని వచ్చే క్యాబినెట్ సమావేశంలో పెట్టి చర్చిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు తుది నిర్ణయం ప్రకటిస్తామని చెప్పారు. మంత్రి నారాయణ నిన్న రాజధాని ప్రాంతంలో పర్యటించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిల భారత సర్వీసుల ఉద్యోగుల భవన సముదాయాలు, మంత్రులు, జడ్జీలు, ముఖ్య కార్యదర్శుల కోసం నిర్మిస్తున్న బంగ్లాలు, సచివాలయ ఐకానిక్ టవర్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, స్పోర్ట్స్ సిటీ, వాణిజ్య ప్రాంతాలు నిర్మించడానికి సుమారు పదివేల ఎకరాలు సీఆర్డీఏకి అవసరమని చెప్పారు. భూసేకరణ చేస్తే తమకు నష్టం వచ్చే అవకాశం ఉందని, భూసమీకరణ చేయాలని ఆయా గ్రామాల్లోని రైతులు కోరారని తెలిపారు. ఈ విషయాన్ని సబ్ కమిటీలో చర్చించారా అని గత క్యాబినెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రస్తావించారని తెలిపారు.

## ఎస్ఐఆర్‌పై వివరణ ఇచ్చిన ఎన్నికల సంఘం

ఢిల్లీ: నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించడమే లక్ష్యంగా ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం చేపట్టామని, దీనివల్ల ఓటర్లకు ఎలాంటి నష్టం ఉండదని ఎన్నికల సంఘం (ఈసీ) స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో ఈసీ కౌంటర్ దాఖలు చేసింది. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై నిన్న ఈసీ కౌంటర్ దాఖలు చేసింది. బీజేపీ, దాని మిత్రపక్షాలకు లబ్ధి చేకూరే విధంగా బీహార్ ఓటర్ల జాబితాలో మార్పులు చేశారన్న ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ మరోమారు తోసిపుచ్చింది. ఈసీ తన రాజ్యాంగ బాధ్యతలను నిర్వర్తిస్తోందని తెలిపింది. అయితే, కొన్ని మీడియా సంస్థలు మాత్రం ఎస్ఐఆర్‌ను తప్పుగా చిత్రీకరిస్తున్నాయని సుప్రీంకోర్టు దృష్టికి ఈసీ తీసుకొచ్చింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఎస్ఐఆర్?ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే, ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఎన్నికల సంఘం జారీ చేసిన ఐడీ కార్డును పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈసీని అనుమానించడానికి ఏమీ లేదని, ఈ అంశంపై మరింత విచారణ జరగాల్సి ఉన్నందున విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది.

## తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం దాశరథి: కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం దాశరథి కృష్ణమాచార్య అని మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కవిగా, రచయితగా.. తన రచనలతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన దాశరథి శతజయంతి సందర్భంగా నివాళులర్పించారు. "నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగించి ధిక్కార స్వరం వినిపించిన వైతాళికుడు. రుద్రవీణ, అగ్నిధార, కవితాపుష్పకం, పునర్నవం, అమృతాభిషేకం, తిమిరంలో సమరం లాంటి సంకలనాలు, అద్భుత కావ్యాలు రచించారు. పీడిత ప్రజల గొంతుకగా జీవించిన దాశరథి తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం. అంతటి మహాకవిని గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం సముచితంగా గౌరవించింది. వారి పేరిట సాహితీ పురస్కారాన్ని ఏర్పాటు చేసి.. జయంతిని అధికారికంగా నిర్వహించింది. ఆ మహనీయుడి రచనలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉంది" అని పేర్కొన్నారు.

# జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిందే

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ
ఉదయం 7 గంటల నుంచే క్షేత్రస్థాయిలో పర్యటించాలి
కలెక్టర్ల కార్యాచరణపై సీఎస్ రోజూ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి
వర్షాకాలం సమస్యల పరిష్కారానికి రూ.కోటి చొప్పున కలెక్టర్ల ఖాతాలకు.. రైతులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
కావాల్సినంత యూరియా ఉంది.. రైతులు ఆందోళన చెందొద్దు



హైదరాబాద్: కలెక్టర్లు ఆయా జిల్లాల పరిధిలో ఆకస్మిక తనిఖీలు జరపాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిరోజు ఉదయం ఏడు గంటల నుంచే క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లాలని చెప్పారు. తద్వారా మిగతా అధికారులు కూడా అప్రమత్తమవుతారని సూచించారు. కలెక్టర్లతో పాటు ఇతర ఐఏఎస్‌లు, అదనపు కలెక్టర్లు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతిరోజూ ప్రభుత్వానికి నివేదిక అందించాలని చెప్పారు. సీఎంఓలోని ఒక్కో అధికారికి రెండేసి ఉమ్మడి జిల్లాల బాధ్యతలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వీలుగా కలెక్టర్ల ఖాతాలో కోటి రూపాయలు చొప్పున అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, వానాకాలం పంటల సాగు, సీజనల్‌వ్యాధులపై అప్రమత్తత, రేషన్‌కార్డుల పంపిణీలో పురోగతి తదితర అంశాలపై సోమవారం ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశా నిర్దేశం చేశారు.

అజాగ్రత్తగా ఉంటే ఉపేక్షించేది లేదు..

'వర్షాల నేపథ్యంలో జిల్లాల పరిధిలో సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కుంటల నీటిని జాగ్రత్తగా ఒడిసి పట్టుకోవాలి. జూలై, ఆగస్టు నెలల్లో కురిసే వర్షాలతో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణ శాఖ అందించే వర్ష సూచనలపై కనీసం మూడు గంటల ముందే రైతులు, ప్రజలను అప్రమత్తం చేసే వీలుంది. ఈ విషయంలో కలెక్టర్లు బాధ్యత వహించాలి. వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పిడుగు పాటు మరణాలను నమోదు చేస్తే భవిష్యత్తులో వారికి ప్రభుత్వ పరంగా సాయం అందించే వీలుంటుంది. వర్షాల సమయంలో జీహెచ్ఎంసీ పరిధిలో ట్రాఫిక్ ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అన్ని విభాగాలు మరింత సమర్థంగా పని చేయాలి. ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేలా జీహెచ్ఎంసీతో పాటు పోలీస్, ట్రాఫిక్ విభాగాలు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా అధ్వర్యంలోని 150 టీమ్‌లు వెంటనే రంగంలోకి దిగాలి. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు..' అని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

అంటు వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

'వర్షాకాలంలో డెంగీతో పాటు సీజనల్ జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ జాగ్రత్తలు తీసుకోవాలి. గిరిజన ప్రాంతాలు, ఏజెన్సీ ఏరియాలు, మారుమూల ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. పీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలి.

యూరియా పక్కదారి పడుతోంది..

కృష్ణా బేసిన్ పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రాజెక్టుల కింద నీటి విడుదల మొదలైంది. త్వరలోనే నాగార్జునసాగర్ నీటిని కూడా విడుదల చేస్తాం. గోదావరి పరిధిలో వర్షాలు తక్కువగా ఉన్నందున కొంత ఆలస్యమవుతుంది. సబ్సిడీతో కూడిన యూరియా పూర్తిగా రైతులకు మాత్రమే చెందాలి. కానీ 20 నుంచి 25 శాతం యూరియా పక్కదారి పడుతున్నట్లు తెలిసింది. యూరియాను డీజిల్‌లో పొగను తగ్గించడానికి వాడుతున్నట్లు తెలిసింది. ఇతర వ్యాపార అవసరాలకు కూడా యూరియాను మళ్లిస్తున్నట్లు ఇటీవల కేంద్రమంత్రి హెచ్చరించారు. దీనిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఈ సీజన్‌లో ఆగస్టు వరకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యూరియా నిల్వ వివరాలను డీలర్లు, షాపుల వద్ద బోర్డుపై ప్రదర్శించాలి.

జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియోకాన్ఫరెన్స్

అధికారులు బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలి. నిల్వల వివరాలు ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలి. అన్నిచోట్ల డీలర్ల వద్ద, షాపుల వద్ద ఇద్దరు అధికారులు, ఇద్దరు పోలీసులను అందుబాటులో ఉంచాలి. ఎరువులకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలి..' అని సీఎం ఆదేశించారు.

కార్డుల పంపిణీలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలి


'కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. రాష్ట్రంలో దాదాపు 7 లక్షల కొత్త కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో దాదాపు 31 లక్షల కుటుంబ సభ్యులు లబ్ధి పొందుతారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ. ప్రస్తుతం రాష్ట్రంలో 96.95 లక్షల కార్డులతో 3.10 కోట్ల మంది సన్న బియ్యం తీసుకుంటున్నారు.

పేదలకు సన్న బియ్యం అందించే ఈ రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలి. ఈ నెల 25వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలి. జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఈ కొత్త కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలి. డిజిటల్ కార్డులు రావడానికి ఆలస్యం అవుతుంది కాబట్టి ప్రింటెడ్ కార్డుల ద్వారా ప్రతి మండలంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు కూడా పాల్గొనాలి. జిల్లాలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒకచోట జిల్లా ఇన్‌చార్జి మంత్రి పాల్గొనాలి..' అని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, సీఎస్ కె.రామకృష్ణారావు తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కొత్తగూడెం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఖమ్మం నుంచి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

## తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ బోర్డు సమావేశం

తిరుపతి: తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశం ముగిసిన అనంతరం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడారు. టీటీడీ బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు. తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకే సముదాయంలో ఉండేలా అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ నిర్మాణం, తిరుమలలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం, ఈ కాంప్లెక్స్ నిర్మాణం సాధ్యాసాధ్యాలను అంచనా వేసేందుకు కమిటీ ఏర్పాటు, అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల ద్వారా తిరుమల కొండపైకి వచ్చే వారి కోసం మెరుగైన వసతులు, టీటీడీలో 142 మంది కాంట్రాక్టు డ్రైవర్ల క్రమబద్ధీకరణ. ఫైలు ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలని నిర్ణయం, ఒంటిమిట్ట రామాలయంలో అన్నప్రసాదాల కోసం రూ.4.35 కోట్లు కేటాయింపు కొత్తగా 700 వేదపారాయణదారులు ఉద్యోగాల కల్పన, ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాల నిర్మాణం కోసం శ్రీవాణి ట్రస్ట్ నిధుల విడుదల, 320 ఆలయాలకు ఉచితంగా మైక్ సెట్ల అందజేత, దేవాదాయ శాఖ సిఫారసుతో 600 మందికి నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి, తిరుమలలో భక్తులు వేచి ఉండేందుకు తగిన నిర్మాణాల కోసం కన్సల్టెన్సీ నియామకం, శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధికి కన్సల్టెన్సీ నియామకం.

## ధన్‌ఖడ్ రాజీనామాపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి: ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రీతిలో తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆరోగ్య కారణాలను చూపుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఇక, ధన్‌ఖడ్ రాజీనామాపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ నిష్పాక్షికత, నిబద్ధతతో బాధ్యతలు నిర్వహించారని జనసేనాని కొనియాడారు. "గౌరవనీయులైన భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ జీ, మీరు భారత్‌కు అంకితభావంతో విలువైన సేవ చేసినందుకు మీకు ధన్యవాదాలు. మీ పదవీకాలం అంతా మీరు ఉపరాష్ట్రపతి పదవి గౌరవాన్ని అచంచలమైన నిబద్ధతతో నిలబెట్టారు. రాజ్యాంగ విలువలను కాపాడారు. దయ, నిష్పాక్షికత, సమగ్రతతో మీరు బాధ్యతలు నిర్వహించారు. రాజకీయ ఒత్తిడి లేకుండా మీ నిర్భయమైన అభిప్రాయాల వ్యక్తీకరణ ప్రజా జీవితానికి ఒక ఉన్నత ప్రమాణాన్ని నిర్దేశించింది. గౌరవనీయమైన పాత్ర నుంచి వైదొలగుతున్న మీకు మంచి ఆరోగ్యం, ఆనందం, ప్రశాంతమైన జీవనం ఉండాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని పవన్ తన పోస్టులో రాసుకొచ్చారు. కాగా, జగదీప్ ధన్‌ఖడ్ 2022 ఆగస్టు 11 నుంచి భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు అందుకున్నారు. రాజ్యసభ ఛైర్మన్‌గా సేవలు అందించారు. అంతకుముందు, ఆయన 2019 నుంచి 2022 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా కూడా పనిచేశారు. తన రాజీనామాకు ముందు, ఆయన పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు రాజ్యసభ ఛైర్మన్‌గా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా, రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఆయన రాజకీయ పక్షాలను కోరారు.

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్

2018-2019 సంవత్సరానికి గానూ రూ.199.5 కోట్ల ట్యాక్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలి



న్యూఢిల్లీ: కాంగ్రెస్‌కు బిగ్ షాక్ తగిలింది. 2018-2019 సంవత్సరానికి గానూ రూ.199.5 కోట్ల ట్యాక్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యూనల్‌ను ఆశ్రయించింది. ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రిబ్యూనల్ కాంగ్రెస్ విజ్ఞప్తిని తిరస్కరించింది. పన్ను మినహాయింపు ఇవ్వడం అంటే ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టంలోని సెక్షన్ 13ఏను ఉల్లంఘించినట్లే అవుతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు అందుకు గల కారణాల్ని ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రిబ్యూనల్ ప్రస్తావించింది. కాంగ్రెస్ పార్టీ తన ఆదాయపు పన్ను రిటర్న్‌ను 2019 ఫిబ్రవరి 2న ఫైలింగ్ చేసింది. ఇది 2018 డిసెంబర్ 31 చివరి తేదీ లోపు చేయాల్సి ఉంటుంది. సెక్షన్ 139(1) ప్రకారం డ్యూ డేట్ కింద రాకపోవడం వల్ల, సెక్షన్ 13ఏ ప్రకారం మినహాయింపు పొందలేకపోయింది. దీనికి తోడు పార్టీ ఇన్ కమ్ ట్యాక్స్ నియమాలకు విరుద్ధంగా నగదు విరాళాలు సేకరించింది. పార్టీ సేకరించిన రూ.14.49 లక్షల నగదులో విరాళాలు అందించిన దాత రూ.2వేల కంటే ఎక్కువ మొత్తంలో సమర్పించారు. తద్వారా సెక్షన్ 13ఏ(డీ) నిబంధనలను ఉల్లంఘించింది. రాజకీయ పార్టీలు మినహాయింపులు పొందాలంటే కఠినమైన నిబంధనలు పాటించాలి. చారిటబుల్ ట్రస్టులకి ఉన్న వెసులుబాటు రాజకీయ పార్టీలకు వర్తించదు. దీంతో తాజా ట్యాక్స్ ట్రిబ్యూనల్ నిర్ణయం కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

## రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎం

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఫ్లైట్ మోడ్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఆయన ఈ రోజు కూడా ఢిల్లీకి వెళుతున్నారని, దేశ రాజధానికి వెళ్లడంలో ఆయన ఇప్పటికే అర్ధ సెంచరీ సాధించారని వ్యంగ్యం ప్రదర్శించారు. ఇన్నిసార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై మాత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఒప్పించే ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి గట్టిగా మాట్లాడాలని సూచించారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారని, అయితే బీసీలు పార్టీల పరంగా రిజర్వేషన్లు కోరుకోవడం లేదని తెలిపారు. చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను వారు కోరుకుంటున్నారని తెలిపారు. రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే బీసీ బిడ్డలు వారిని వదిలి పెట్టరని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై రెండు జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని కవిత ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడుతున్న మాటలు బాధాకరమని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి గతంలోనే పంపించినప్పటికీ రాష్ట్రపతి వద్ద పెండింగులో పెట్టి తిరిగి పంపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లుకు మతపరమైన రంగు పులిమి బీజేపీ బిల్లును పాస్ చేయడం లేదని విమర్శించారు. గుజరాత్‌లో ఎలాంటి రిజర్వేషన్లు ఇచ్చారో అందరికీ తెలుసని, తెలంగాణ విషయంలో మాత్రం బీజేపీ మరో రకంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ 50 శాతానికి పైగా రిజర్వేషన్లను అమలు చేస్తోందని కవిత వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి న్యాయస్థానాల పరిధిలో ఉందని సాకులు చెబుతోందని విమర్శించారు. బీసీ బిడ్డలను రిజర్వేషన్లకు దూరంగా ఉంచాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## ధన్‌ఖడ్ రాజీనామా.. కారణాలు అవేనా..?

మొదటి పేజీ తరువాయి

నీతీశ్ కుమార్ కోసమే..?.. బిహార్ ముఖ్యమంత్రిగా ఉన్న నీతీశ్ కుమార్‌ను తదుపరి ఉపరాష్ట్రపతిగా చేయాలన్న ఉద్దేశంతోనే ధన్‌ఖడ్ రాజీనామా చేశారనే చర్చ నడుస్తోంది. భాజపా నేతలు చేస్తున్న ప్రకటనలు దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. నీతీశ్ ఉపరాష్ట్రపతి కావడంలో తప్పేంటని బిహార్ మంత్రి నీరజ్ కుమార్ సింగ్ వ్యాఖ్యానించారు. నీతీశ్ ఆ పదవిలో ఉంటే రాష్ట్రానికి ఎంతో మంచిదని, అందరూ అదే కోరుకుంటున్నారని మరో భాజపా ఎమ్మెల్యే హరిభూషణ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం అదే రాష్ట్రానికి చెందిన జేడీయూ నేత హరివంశ్ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్నారు. మరోవైపు నీతీశ్‌కు ఉపరాష్ట్రపతి కావాలని ఉందనే విషయంపై గతంలోనూ ఊహాగానాలు వచ్చాయి. ఇదే విషయంపై అనేక మంది ఆ పార్టీ నేతలు తమను సంప్రదించారని భాజపా మాజీ ఎంపీ, దివంగత నేత సుశీల్ కుమార్ 2022లో పేర్కొన్నారు.

అవమానంగా భావించారా..?... వర్షాకాల సమావేశాల తొలిరోజు జరిగిన పరిణామాలు కూడా ధన్‌ఖడ్ రాజీనామా వెనక కారణాలనే వాదన ఉంది. జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన కోరుతూ 68 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేసిన నోటీసు తనకు అందిందని, దాన్ని అంగీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించడం.. అధికార పార్టీకి మింగుడుపడని విషయంగా మారినట్లు సమాచారం. ఈ అంశానికి సంబంధించి లోక్‌సభలో ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెడుతున్న సమయంలోనే రాజ్యసభ ఛైర్మన్ దీన్ని అంగీకరించడం తొందరపాటు చర్యగా అధికార పార్టీ భావించిందనే వాదన ఉంది. సోమవారం సాయంత్రం నిర్వహించిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు హాజరుకాకపోవడం ధన్‌ఖడ్‌కు ఆగ్రహం తెప్పించిందని సమాచారం. దీంతో రాజ్యసభ ఛైర్మన్ సభను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారని తెలుస్తోంది. ఇలా సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జరిగిన పరిణామాలపైనా తాజాగా చర్చ నడుస్తోంది. ఈ అంశాలను కాంగ్రెస్ సహా విపక్షాలు ప్రస్తావిస్తున్నాయి.

## జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సరిహద్దులు నిర్ణయించాలి

అమరావతి: ఏపీలో జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దుల పేర్లు మార్పులు చేర్పుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వీటిపై అధ్యయనం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో సభ్యులుగా ఏడుగురు మంత్రులను నియమించింది. వీరిలో అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ ఉన్నారు. దీనికి కన్వీనర్‌గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉపసంఘంలోని మంత్రులు పరిపాలనా సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని తెలిపింది. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘానికి ప్రభుత్వం సూచించింది. సామాజిక, ఆర్థిక, అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశించాలని, జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సరిహద్దులు నిర్ణయించాలని ఆదేశించింది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని దిశానిర్దేశం చేసింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ, సీసీఎల్ఏకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## మూసాపేట్ చిత్తరమ్మా తల్లికి పూజలు చేసిన ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు





తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జులై 22: ఆషాఢ మాసం పురస్కరించుకొని ఈ రోజు కూకట్పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్,మూసాపేట్ చిత్తరమ్మా తల్లి కి బోనం సమర్పించి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీర్వాదం పొందిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి దయ తో దేశ వ్యాప్తంగా వర్షాలు పడాలని, పాడి పంటలు పండాలని, అందరు బాగుండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానకార్యదర్శి గురజాల మల్లేష్, మూసాపేట్ సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్ గిరీష్ కుమార్,కోడిచర్ల అశోక్, కర్క లోహిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 24న సికింద్రాబాద్ లో మెగా జాబ్ మేళా నిర్వహణ



జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై -22: జల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించుటకు జూలై 24న గురువారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మెగా జాబ్ మేళా కార్యక్రమం సికింద్రాబాద్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతారామ స్పిన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గత 17 సంవత్సరాలుగా కోర్ స్పన్ యార్న్ (సి.ఎస్.వై) తయారి లో అగ్రగామిగా ఉందని, మేడ్చల్ సమీపంలోని తునికి కల్సా సిద్దిపేట జిల్లాలో ఆధ్యాత్మిక సౌకర్యాలతో కూడిన కర్మాగారాన్ని కలిగి ఉందని, విస్తరణలో భాగంగా 300 మిషన్ ఆపరేటర్ పోస్టులను ఆ సంస్థ భర్తీ చేస్తుందని తెలిపారు. మిషన్ ఆపరేటర్ పోస్టులకు 10వ తరగతి, ఇంటర్ పాస్ లేదా విద్యార్హత లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చుని, అనుభవం అవసరం లేదని, వీరి వయస్సు 18-40 లోపు, ఉండాలని, నెలకు వేతనం 10000 నుంచి 17 వేల వరకు ఉంటాయని, వీరికి ఉచిత శిక్షణ ఉచిత వసతి మహిళల కోసం ఉచిత హాస్టల్ త్రాగునీరు చికిత్స సౌకర్యాలు ఉంటాయని అన్నారు. ఆసక్తి ఉన్నవారు జూలై 24న ఉదయం 10.30 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సికింద్రాబాద్ లోని నిర్మాణ సంస్థ ఆరవ అంతస్తు ఆఫీస్ నెంబర్ 608, మినర్వా కాంప్లెక్స్ వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9063173935 9063173934, 7337459857 ఫోన్ నెంబర్ ల నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## నైరుతి రెడ్డికి ఘన సన్మానం



గుంతకల్లు ప్రతినిధి పల్లె రామాంజనేయులు జులై 23 (శుభోదయం న్యూస్) : జిల్లా వైసీపీ ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డిని కార్యకర్తలు ఘనంగా సన్మానించారు ఇంటింటికి వంచన అనే కార్యక్రమంలో భాగంగా పామిడిలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమెను కార్యకర్తలు సన్మానించారు.

## ఇంటింటికి వంచన గోడ పత్రాలను విడుదల చేసిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి




గుంతకల్లు ప్రతినిధి పల్లె రామాంజనేయులు జులై 23 (శుభోదయం న్యూస్): ఇంటింటికి వంచన గోడ పత్రికలను వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి కార్యకర్తలతో పాటు మంగళవారం విడుదల చేశారు పామిడి పట్టణంలో జరిగిన సభలో ఆమె ఈ పత్రికలను విడుదల చేశారు

## జక్కంపూడి రాజాను అరెస్టు చేయడం అమానుషం వైసీపీ యువజన విభాగం నియోజవర్గ ఇన్చార్జ్ అబ్దుల్ బాసిద్



గుంతకల్లు ప్రతినిధి పల్లె రామాంజనేయులు జులై 23 (శుభోదయం న్యూస్) : వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగంరాష్ట్ర అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజాను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అబ్దుల్ బాష మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి వైసిపి నాయకులు కార్యకర్తలు పైన కక్ష కట్టిందని అరెస్టులకు తెరలేపిందన్నారు అక్రమరస్తులపై తాము ఊరుకునేలేదని ప్రభుత్వ తీరుపై అబ్దుల్ బాసిద్ అగ్ర వ్యక్తం చేశారు

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన పువ్వాడి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం దుబాగుంట గ్రామంలో 261 బూత్ పరిధిలో కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహరెడ్డి అదేశాలమేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కరపత్రాల ద్వారా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి గుంటుపల్లి శ్రీను, పువ్వాడి వెంకట్(బిల్డర్),గ్రామ టిడిపి అధ్యక్షుడు దయిండే శంకర్, మాజీ సర్పంచ్ పోతురాజు వెంకట్రావు, ఉడుముల ప్రభకార్ రెడ్డి,దయిండె తిరపతయ్య, మల్లికార్జున రెడ్డి, నాగార్జున రెడ్డి,నాగేశ్వరరావు, బుక్కాపురం గ్రామ టిడిపి అధ్యక్షుడు మొరుబోయిన రాజేంద్ర,టిడిపి నాయకులు అంకె దనమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ఘనంగా సంక్షేమ పథకాలు అమలు

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై -21: పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా 4847 మంది నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు గారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ తిరిగి కాళ్ల చెప్పులు అరిగి అలిసిపోయారే తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 4,847 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అందులో అనుసంధానం చేస్తూ 24 వేల 770 మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాగే గతంలో ఉన్న రేషన్ కార్డులలో 10 వేల 715 మంది సభ్యులను జత చేయడం జరిగిందని, దీనితో నియోజకవర్గంలో మొత్తం 35 వేల 485 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అలాగే 3 వేల 289 రేషన్ కార్డు దరఖాస్తులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. కారు, ట్రాక్టర్ ఉందని రేషన్ కార్డు కోత పెట్టవద్దని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత టిఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు. కాని ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. ప్రజలు ఘటక తినే కాలంలో స్వర్గీయ ఎన్టీ రామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలోని 29 రాష్ట్రాలలో, సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆహార భద్రత, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులను, ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తొలగిస్తూ వస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరాలంటే మళ్ళీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అన్నారు. అలాగే పెద్దపల్లి కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, జిల్లా గ్రంధాలయ చైర్మన్, అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు మరియు డిఎస్ఓ, నియోజకవర్గంలోని పలువురు తహశీల్దార్లు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇటుక సరఫరా ధర నిర్ణయం పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ శుభోదయం న్యూస్ జులై -22: పెద్దపల్లి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకలను ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు ఇటుక బట్టీల యాజమానులు నిర్ణయించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటుక బట్టీల యాజమాను లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పెద్దపల్లి జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల నుంచి తక్కువ ధరకు ఇటుక సరఫరా చేయాలని వారిని ఒప్పించడం జరిగింది. మొదటి విడత కింద పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం 9 వేల 421 ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు చేయగా ఇప్పటివరకు 6 వేల 18 ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేసామని, 3 వేల 847 గృహాలకు మార్కింగ్ చేసి బేస్మెంట్ పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 12,000 ఇటుకల అవసరం అవుతాయని, ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల యాజమాన్యుల సమావేశంలో నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి, శ్రీరాంపూర్, పాలకుర్తి, కమాన్ పూర్ మండలాల్లోని లబ్ధిదారులకు పెద్దపల్లి మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి, సుల్తానాబాద్ ఓదెల, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని లబ్ధిదారులకు సుల్తానాబాద్ మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి సరఫరా అవుతుందని అన్నారు. ధర్మారం మండలంలోని ఇటుక బట్టీలు ధర్మారం మండలానికి, రామగిరి , రామగుండం మండలాల్లో తయారు అయ్యే ఇటుక బట్టీల నుంచి రామగిరి మంథని ముత్తారం మంథని మండలాలకు ఇటుకల సరఫరా అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అవసరమైన ఇటుకలను ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి ద్వారా ఒకేసారి లిఫ్ట్ చేయుటకు వాహన సంఖ్య తో పర్మిట్ లెటర్ ఎంపీడీవో ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను పూర్తి స్థాయిలో త్వరగా నిర్మించుకోవాలని, ఈ ప్రక్రియను పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి, పిడి హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా జాతీయ పతాకం దినోత్సవం




గుంతకల్లు ప్రతినిధి పల్లె రామాంజనేయులు జూలై 23 (శుభోదయం న్యూస్): భారత రాజ్యాంగఅవగాహన వేదిక ఆధ్వర్యంలో బాబాసాహెబ్ రామ్ జి అంబేద్కర్ వాల్యూ ఎడ్యుకేషన్ గ్రంథాలయం నందు మహిళా విభాగ అధ్యక్షురాలు జింకల సరస్వతి ఆధ్వర్యంలో భారత జాతీయ పతాక దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది ముందుగా పెద్దలు తిమ్మయ్య మాట్లాడుతూ భారతదేశ జాతీయ పతాకం స్వీకరణగురించీ క్లియర్గా వివరించానుభారత జాతీయ పతాకం స్వీకరణ పూర్తి వివరాలు 1947, జూలై 22 తేదీన ఢిల్లీలో జరిగిన భారత జాతీయ అసెంబ్లీ సమావేశం జరిగింది నాయకులు: జవహర్‌లాల్ నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్, సర్దార్ వల్లభభాయ్ పటేల్ తదితరులుఆమోదం ఇచ్చిన సంఘం: భారత స్వాతంత్ర్య సమితి జాతీయ పతాకం రూపకల్పన “పింగళి వెంకయ్య” అనే ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు రూపొందించారు. ఈ పతాకాన్ని ఆధారంగా తీసుకొని స్వాతంత్ర్యానికి ముందు మరియు తరువాత కొన్ని మార్పులు చేశారు. ఇది మూడు రంగుల జెండా మొదటిది కేసరి త్యాగాన్ని, ధైర్యాన్ని సూచిస్తుంది. రెండవది తెలుపు శాంతిని, సత్యాన్ని సూచిస్తుంది మూడవది ఆకుపచ్చ పర్యావరణాన్ని, అభివృద్ధిని సూచిస్తుందిపతాకం మధ్యలోన నీలం చక్రం అశోక చక్రం 24 రేఖలను సూచిస్తుంది ఇది అశోకుడి ధర్మాన్ని సూచిస్తుంది ఇది సమానంగా మూడు రంగుల మధ్య భాగంలో ఉంటుంది. ఇదిసాంప్రదాయంగా మౌర్య చక్రవర్తి అశోకుడి చక్రాన్ని ఆధారంగా తీసుకొని రూపొందించబడింది. అని తెలియజేశారు. అనంతరం వెల్లి పోగుల ఆనంద్ మాట్లాడుతూజాతీయ పతాక మధ్యలోఇందులో 24 రేఖలు ఉంటాయి %-% ఇవి ధర్మ చక్రానికి ప్రతీక. జాతీయ పతాకాన్ని 1947 జూలై 22న స్వీకరించారని గుర్తుంచుకోవాలి. జెండాను సరిగా ఎత్తడం, వదలడం, మడచడం వంటి అంశాలను జాతీయ గౌరవ చట్టం లో పేర్కొన్నారు. జాతీయ పతాకాన్ని ఎటువంటి అవమానకరంగా ఉపయోగించరాదు ఇది దేశ గౌరవానికి ప్రతీక భారత రాజ్యాంగం లో ప్రాథమిక హక్కుల తో పాటు మనం చేయాల్సిన ప్రాథమిక విధులు ఉన్నవి అందులో మొదటిది మనబాధ్యత భారత జాతీయ పతాకాన్ని గౌరవించుకోవడం జాతీయ గీతాన్ని గౌరవించుకోవడం ప్రతి ఒక్క భారతీయులు చేయాల్సిన బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమానికి ఐదవ వాడు సచివాలయం వీఆర్వో చంద్రశేఖర్, ఉమెన్ ప్రొటెక్షన్ సునీత, అమ్యూనిటీస్ శ్రీనివాసులు, వెల్ఫేర్ సెక్రెటరీ నరేంద్ర, సావిత్రిబాయి పూలే మహిళా అధ్యక్షులు తలారి భారతి జింకల ప్రసాదు నారాయణ నవీన్ కుమార్ ఆనంద్ రాజు అంబేద్కర్ భారత రాజ్యాంగ అవగాహన వేదిక నాలుగో వార్డ్ కన్వీనర్ రామాంజనేయులు రాజేంద్రనగర్ కోఆర్డినేటర్ రాజేశ్వరి తిలక్ నగర్ కోఆర్డినేటర్ షాజది బేగం మోహన్ రావు కండక్టర్ నారాయణ తదితర కాలనీవాసులు పాల్గొనడం జరిగినది.

## ఫిట్నెస్ లేని బస్సులు శ్రీ సాహితీ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోండి

డీఈఓ పి డి ఎస్ యుకు నాయకుల వినతిపత్రం




గుంతకల్లు ప్రతినిధి పల్లె రామాంజనేయులు జూలై 2 3(శుభోదయం న్యూస్): ఫిట్నెస్లేనిబస్సులునడుపుతున్నవజ్రకరూరు మండలం గంజికుంట లో ఉన్నటువంటి శ్రీ సాహితి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డి ఈ ఓ కు పిడిఎస్యు నాయకులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూవేలాది రూపాయలు విద్యార్థి తల్లి,దండ్రుల నుండి యూనిఫార్మ్, బుక్స్ ఫీజు, బెల్ట్, షూ అంటూ వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు, ఏమాత్రం కూడా సేఫ్టీ మెజర్మెంట్స్ లేకుండా ఒక రేకుల షెడ్డు కింద విద్యార్థులకు స్కూలు నిర్వహిస్తున్నటువంటి పరిస్థితి గంజికుంట గ్రామం లో ఉన్నటువంటి శ్రీ సాహితి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ లో ఉంది, అలాగే పాతబడిన బస్సులకు పేయింట్ వేయించి తిరిగి అదే బస్సులలో విద్యార్థులను తరలిస్తున్నారు. పిట్ నెస్ లేని బస్సులను కూడా నడుపుతున్నారు వాటిని కూడా సీజ్ చేయాలి. అంతే కాకుండా శ్రీ సాహితి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ ఆవరణంలో విద్యార్థులకు సరిపడ మరుగుదొడ్లు లేవు. టీచింగ్.నాన్ టీచింగ్ టీచర్లు కూడా సరిగ్గా లేని పరిస్థితి ఉంది. టీచర్లు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పెయిల్ అయిన వాళ్ళతో విద్యార్థులకు టీచింగ్ చెప్తున్నారు డిఇఓస్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా కోరుతున్నాము. లేని పక్షం లో ఆర్జేడి దృష్టి కీ తీసుకెళ్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం,ఈ కార్యక్రమంలో పీడీ.ఎస్.యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కోశాధికారి బండారు శంకర్ కణేకల్ మండల అధ్యక్షులు మహీంద్రా,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఆధారంగా దొంగను పట్టుకున్న వన్టౌన్ సిఐ మనోహర్



గుంతకల్లు ప్రతినిధి పల్లి రామాంజనేయులు జూలై 23 (శుభోదయం న్యూస్) : వన్టౌన్ సిఐ బి మనోహర్ సీసీ కెమెరా ఆధారంగా ఓ దొంగను పట్టుకున్నారు మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో నివాసం ఉంటున్న షేక్ నబి రసూల్ బళ్లారి రోడ్ లోఏం డి జి ఇంజనీర్ వర్క్స్ అండ్ బిల్డింగ్ షాప్ పెట్టుకుని జీవనం సాగించేవాడు ఈ నేపథ్యంలో ఈనెల 20వ తేదీ తన దుకాణం మూసివేసి ఎప్పటిలాగే ఇంటికి వెళ్ళాడు అయితే 21వ తేదీ ఉదయం తన దుకాణం కు వచ్చి చూడగా తాళాలు పగలగొట్టి ఉన్నాయని వెంటనే తన దుకాణంలో ఉన్న వస్తువులను చూసుకోగా దాదాపు ఒక లక్ష 80వేలు విలువచేసే సామాన్లు దొంగలించబడ్డాయని గుర్తించి వన్టౌన్ సిఐ మనోహర్ కు ఫిర్యాదు చేశారు కాగా దుకాణానికి సిసి కెమెరాలు ఉండడంతో వన్ టౌన్ సిఐ మనోహర్ సీసీ కెమెరాలు ఆధారంగా దొంగను గుర్తించారు బుధవారం ఉదయం ఉమామహేశ్వర నగర్ కు చెందిన దూదేకుల ఇమామ్ను అరెస్ట్ చేసి కోర్టు హాజరు పరిచారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు అమర్చుకోవాలి అన్నారు దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన తక్షణమే గుర్తించవచ్చని ఆయన పేర్కొన్నారు

## జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం నైరుతి రెడ్డి



గుంతకల్లు ప్రతినిధి పల్లె రామాంజనేయులు జూలై 23 (శుభోదయం న్యూస్) : జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అంటూ వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి అశేష కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు మంగళవారం పామిడి పట్టణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందాయని కూటం ప్రభుత్వం సూపర్ సిక్స్ అంటూ బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎంతోమంది మహిళలు పై అఘాయిత్యాలు అత్యాచారాలు జరిగాయని చరిత్రలో ఇంతవరకు ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలాలు లేవన్నారు గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మహిళలు సంక్షేమ బాధ్యతని చెప్పిన సంగతి గుర్తుందా అంటూ ఆమె ఎద్దేవ చేశారు వచ్చే సంస్థాగత ఎన్నికలతో పాటు 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వైసిపి ఘనవిజయం సాధిస్తుందని ఆమె పేర్కొన్నారు తన తండ్రివై వెంకట్రామిరెడ్డి గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజల సంక్షేమాన్ని కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు.

### గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన
# టిట్కో ఇల్లు త్వరలోనే పూర్తి చేసి ఇస్తాం
### తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్



పెనమలూరు, నియోజకవర్గ,(శుభోదయం న్యూస్): ఈరోజు ఉయ్యూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జంపాన గుర్నాధం ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఉయ్యూరు లోని 18 వ వార్డులో ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గుర్చి వివరించిన రాజేంద్రప్రసాద్ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...గత జగన్మోహన్ రెడ్డి అసమర్ధత పాలన వల్ల ఆగిపోయిన టిట్కోఇల్లు త్వరలోనే పూర్తి చేసి అర్హులైన పేదలందరికీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దెబ్బతిన్న రహదారులను బాగు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యన్నారాయణ, పిఎసి చైర్మన్ కూనపరెడ్డి శ్రీనివాసు,మాజీ ఛైర్మన్ కుద్దుస్, 18 వార్డు కౌన్సిలర్ బిస్మిల్లా ఖాన్ ,అప్పల నాయుడు ,పైడియ్య, అనిల్, సగర సాధికార కన్వీనర్ జంపన శ్రీనివాస్,మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా,4 వార్డ్ అధ్యక్షులు సాంబశివరావు, శివాలయం చైర్మన్ కుటుంబరావు,పార్టీ నాయకులు రత్నం బుజ్జి,పుట్టి చంటి,యూనిట్ ఇంచార్జ్ చలపాటి శ్రీను, చిట్టిమోతల సుబ్బారావు,చిట్టి,గఫూర్, సాంబశివరావు,సజిత్, సలీం , రాంబాబు ,ఆల్ రియాజ్, ఆసిఫ్, నూరు, అబ్బాస్ ఇంకా వార్డులోని పలువురు నాయకులు ,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ద్వారా సేవలు విస్తృతం చేయాలి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ప్రపంచవ్యాప్తంగా 220 పైగా దేశాల్లో 107 సంవత్సరాలకు పైగా అత్యవసర సేవలు అందిస్తున్న ఏకైక స్వచ్ఛంద సేవా సంస్థ లయన్స్ క్లబ్ మాత్రమే అని క్షేత్రస్థాయిలో లయన్స్ క్లబ్స్ ద్వారా సేవలు మరింత విస్తృతం చేయాలని పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లైన్ లింగం శివశంకర్ అన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిన్న రాత్రి వైభవంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా దృష్టి



సంరక్షణ,అన్న ప్రసాద వితరణ, యువత సాధికారత, మధుమేహంపై అవగాహన, పర్యావరణ పరిరక్షణ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కోట్లాదిమంది ప్రజల అవసరాలను గమనించి సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విపత్తు సాయంగా కోట్లాది రూపాయలు వెచ్చించిన ఘనత లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థకే దక్కుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వారెన్ బఫెట్ బిల్ గేట్స్ లాంటి మేధావులు లయన్స్ క్లబ్ తో పనిచేయటానికి ఆసక్తి చూపుతున్నారంటే లయన్స్ ఇంటర్నేషనల్ గొప్పతనం అర్థమవుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో కూడా ప్రజల అవసరాలను గుర్తించి అనుగుణంగా సేవలందించేలా నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పంచకర్ల చక్రవర్తి, కార్యదర్శిగా మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారిగా అక్కినేని రాఘవేంద్రరావు, నందిగం స్వామి ,ఆళ్ల గోపాలకృష్ణ, గూడపాటి రత్న శేఖర్ లతో కూడిన కార్యవర్గాన్ని లైన్స్ జిల్లా పూర్వపు గవర్నర్ మిరియాల వెంకటేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మాజీ గవర్నర్లు జే ఎన్ శంకర్ గుప్తా, వై పి సి ప్రసాద్, గద్దే శేషగిరి, వైస్ గవర్నర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దినేని చక్రధర్, ముత్య ప్రసాద్ ,దుత్తా శ్రీనివాస్, కొల్లి రామకృష్ణ ప్రసాద్, జాన్ బాబు, భాను సుందర్ కుమార్, రీజినల్ చైర్మన్ గాజుల రామారావు, టిడిపి నాయకులు దయాల రాజేశ్వరరావు, మూల్పురి సాయి కళ్యాణి, డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, రాజీవ్, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ కాకాని బాబు, చిన్నాల చిన్నా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి చిరు సత్కారం





(శుభోదయం న్యూస్), బిట్రగుంట: బోగోలు మండలంకోవూరుపల్లి సచివాలయంలోఐదేళ్లపాటు ఉత్తమసేవలందించిబదిలి అయిన మహిళా పోలీస్ కె.మౌనిక,అగ్రికల్చర్ అసిస్టెంట్ పి.సుధీర్,ఏఎన్ఎం డి.అనిత,సర్వేఅసిస్టెంట్ కె.సురేష్ లకు కోవూరుపల్లిసచివాలయసిబ్బంది గ్రామ తెలుగుదేశంపార్టీనాయకులు ఇందుపూరిరామమోహనరెడ్డి,రంగయ్య,భాస్కర్,శీనయ్య, ఆధ్వర్యంలోచిరుసతాక్రంఏర్పాటుచేశారు.ఈసందర్భంగా పంచాయతీకార్యదర్శియస్. రాజగోపాల్ మాట్లాడుతూ సచివాలయసిబ్బంది ప్రజలతోమమేకమైఅవసరమైనసేవలుఇంటివద్దకేఅందించారని,ప్రతిప్రభుత్వఉద్యోగికిబదిలీఅనేదివిధినిర్వహణలోసహజమన్నారు.అనంతరంవారినిశాలువాలతోసత్కరించారు. పైకార్యక్రమంలోడిజిటల్ అసిస్టెంట్ యం.శ్యాంసుధాకర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి.భారతి, పంచాయతీకార్యదర్శి బి.కృపమయి,ఏఎన్ఎంఅమలతదితరులుపాల్గొన్నారు.

## యదేచ్ఛగా మద్యం విక్రయాలు
## సాగిస్తున్న బెల్టు షాపులను నివారించాలి
### డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎక్సైంజ్ సిఐకి వినతి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): 2025 జూలై 22వ తేది నాడు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమయపాలన పాటించని బార్లు,మద్యం షాపుల పై చర్యలు తీసుకోవాలని మరియు యదేచ్ఛగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయిస్తున్న వారిపై తనిఖీలు నిర్వహించి బెల్ట్ షాపులను నివారించాలని కోరుతూ ప్రోహిబిషన్ మరియు ఎక్స్చేంజ్ శాఖ బద్వేలు సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ తమరి పరిధిలో లైసెన్స్ కలిగి ఉండి నిర్వహిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్లు ప్రభుత్వం నిర్దేశించిన సమయపాలన పాటించకుండా ఉదయం 5:00 గంటలకే షాపులు తెరచి మద్యం విక్రయాలు సాగిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారని, మద్యం షాపుల యజమానుల ప్రోత్సాహంతో ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగుతున్నడంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మధ్యతరగతి కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి,ఆర్థికంగా చితికి పోతూ,నిత్యం కుటుంబాల్లో అనిచ్చితి నెలకొని, కుటుంబ విలువలు మంట కలిసి పోతున్నాయని, సమయపాలన పాటించని బార్ అండ్ రెస్టారెంట్లపై తనిఖీలు నిర్వహించి,మద్యం షాపు యజమానుల ద్వారా బెల్ట్ షాపులకు తరలిస్తున్న మద్యాన్ని నిరోధించి, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు లేకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు చాపలి సుధాకర్ లు పాల్గొన్నారు.

### ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులుగా
## నామినేషన్ దాఖలు చేసిన కొండపల్లి చిన్న సుబ్బారావు



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్):శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల కమిటీ అధ్యక్షులుగా అట్టహాసంగా పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, మాజీ కమిటీ సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేసిన యోగివేమన యూనివర్సిటీ ఈసీ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు ముందుగా మహాత్మా గాంధీజీ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి పలువురు ఆర్య వైశ్య ప్రముఖుల నాయకుల తో కలిసి ర్యాలీగా బయలుదేరి వాసవి మాత అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు, ఈ కార్యక్రమంలో ఉరిమి శ్రీనివాసులు, సకల గోవింద స్వామి, సగల రాధాకృష్ణమూర్తి, భూపాలం నాగరాజు, గుబ్బ వెంకటేశ్వర్లు, దిండుకురి సుబ్బరాయుడు, చిన్న నరసింహారావు, మాకం శేషయ్య, చుండూరు వెంకటసుబ్బయ్య, చెక్క సుధాకర్, కొలపర్తి సుబ్బారావు, ఓబయ్య,పలువురు పాల్గొన్నారు.

## సుపరి పాలన కార్యక్రమంలో
## టిడిపి నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి(శుభోదయం న్యూస్ ): సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో బిమఠం మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి గారి సూచనలతో రేకలకుంట పంచాయతీ బూతు నెంబర్ 231 వాంపల్లి చెరువు, డి అగ్రహారం బూతు నెంబర్ 228 లోని గొల్లపల్లి గ్రామాలలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి , ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పిఏ ఆదినారాయణ, మాచుపల్లి రమేష్ నాయుడు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు గుజ్జు రామాంజనేయులు,పుటాల శివ యాదవ్, సుధాకర్,కోడూరు రాజు, గొల్లపల్లి ఓబయ్య, కొండయ్య, గంగన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

### సీఎం ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన
# ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్ -జూలై 22 (శుభోదయం న్యూస్): పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బర్రింకలపాడులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సీఎం సహాయ నిది చెక్కులను పంపిణీ చేశారు. బుట్టాయిగూడెం మండలం లక్ష్మడుగూడెం గ్రామానికి చెందిన రావూరి శ్రీనివాస్, వెలుగుల గంగభవాని, రాజానగరం కు చెందిన ఉప్పల రామతులసి లకు మొత్తం ?1,55,500/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ద్వారా పేద కుటుంబాలకు అత్యవసర సమయంలో మెరుగైన వైద్య సేవలు అందుతాయి. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు నాయకత్వం మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకువెళ్తున్నాం" అని తెలిపారు.

## జంగారెడ్డిగూడెంలో వైసీపీ పార్టీ విస్తృత సమావేశం




జంగారెడ్డిగూడెం -డివిజన్ ఇంచార్జ్- జూలై 22(శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం రాజా రాణి కళ్యాణ మండపంలో జరిగిన వైయస్సార్సీపి ఉస్తృత సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ విజయరాజు, ఏలూరు పార్లమెంట్ ఇంచార్జి కారుమూరి సునీల్ ఈ సమావేశంలో కారు మూరి సునీల్ మాట్లాడుతూహర వీరమల్లు సినిమా ధరలు పెంచుకున్నారు కాని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించారా అని, రాష్ట్రంలో వైసీపీ జెండా వేసుకున్న ప్రతి ఒక్కరిని కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందిఅని, ప్రతి ఒక్కరి మీద అక్రమ కేసులు బనాయించి ప్రతి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులను నాయకుడను, కార్యకర్తలను, జైలు పాలు చేసి, మళ్లీ ప్రజలను మోసగించి మాయమాటలతో అధికారంలోనికి రావాలని, కోటమి ప్రభుత్వం కుచితత్వ బుద్ధితో ప్రజలను మోసగిస్తున్నారని, తెలియజేశారు. ఎంపీ మిధున్ రెడ్డి అరెస్టు కూటమి ప్రభుత్వం కుట్రే అని, ఇంకా ఈ నాలుగేళ్ల పరిపాలనలో ఎంతమంది వైయస్సార్సీపి నాయకులను అక్రమ కేసులు బనాయించి కక్ష కట్టి జైలు పాలు చేస్తారు అని, ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్త ఇటువంటి బెదిరింపులకు లొంగవద్దని ప్రాణాలకు తెగించైన వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోనికి తీసుకురావలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని ఈ సభ ముఖంగా తెలియజేశారు.జగన్ ప్రవేశ పెట్టిన క్యూ ఆర్ కోడ్ ను ప్రతి ఇంటికి తీసుకువెళ్ళి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలు వివరించండి అని,పవన కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా ఉండడం ఈ రాష్ట్రానికి దౌర్భాగ్యం అని,మళ్ళీ వైయస్సార్సీపి పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త , నేతలు సమష్టిగా కృషిచేయాలిఅని,గతంలో వైసీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగిందిఅని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసు కుంటున్నాం అని ఈ సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో సుమారు 5000 మందికి పైగా వైసీపీకి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు, మీడియా మిత్రులకు కార్యకర్తలకు ఘనంగా భోజనం కార్యక్రమం ఏర్పాట్లు నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాథ రావు , జంగారెడ్డిగూడెం వైఎస్ఆర్సిపి మీడియా కోఆర్డినేటర్ అచ్యుతరామయ్య జంగారెడ్డిగూడెం మండల, పట్టణం వైసిపి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### చింతలపూడిలో హోంమంత్రి పర్యటన
# విజయవంతం చేయండి
### డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి



జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్- జూలై 22 (శుభోదయం న్యూస్):జంగారెడ్డిగూడెంలో నాడు వైయస్సార్ సిపి అధికారంలో ఉండగా 27 మంది ఆ ప్రభుత్వ అక్రమ కల్తీ మద్యం, సారా తాగి మృతి చెందారు నేడు లిక్కర్ స్కాములో ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుతో వారి ఆత్మకు శాంతి కలుగుతుంది అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు.జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో మండల రైతు అధ్యక్షులు ఎలికే వర ప్రసాద్ ఇంటి వద్ద మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడారు.ఈసందర్భంగా శేషు మాట్లాడుతూ నాడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఆయన, ఆయనతోపాటు ఉన్న ఆయన అనుచరులు లిక్కర్ స్కాములో భాగమై ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసి అక్రమ సంపాదన లక్ష్యంగా మద్యం పాలసీ తీసుకువచ్చారు అని శేషు అన్నారు. మధు మేము ప్రతిపక్షంలో ఉండగా ఇదే విషయాన్ని పదే పదే చెప్పమని గుర్తు చేశారు డిజిటల్ ట్రాన్సక్షన్ లేకుండా కేవలం నగదు రూపంలో అమ్మకాలు జరిపారు ఇదంతా తాడేపల్లి ప్యాలెస్ కు చేరుతుందని చెప్పమని ఈరోజు అదే నిజం అయ్యింది అని అన్నారు. ఇప్పటికే సిట్ రిపోర్టులో వాళ్ళ బిగ్ బాస్ పేరు ఆయన పాత్ర చాలా స్పష్టంగా తెలిపారు అని తదుపరి అరెస్టు వాళ్ళ బిగ్ బాస్ అరెస్ట్ ఖాయం అమీ అన్నారు. ఇప్పటికే 12 మంది అరెస్టు 68 కోట్ల రూపాయలు జప్తు జరిగింది అని, ప్రాధమికంగా 3500 కోట్ల అవినీతి జరిగిందని సిట్ రిపోర్టు తేల్చిచెప్పింది అని అన్నారు. పూర్తి సాక్ష్యాధారాలతో తప్పు చేసిన ఆ పార్టీ ముఖ్య నేతలు అరెస్ట్ తధ్యం అని శేషు తెలిపారు.రేపు అనగా 23 వ తేదీ చింతలపూడి పట్టణంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటన ఉందని ఉదయం 10 గంటలకు ఆర్కే పంక్షన్ కల్యాణ మండపంలో సభ నిర్వహణ ఉంటుందని కావున ఈ కార్యక్రమానికి మండలం నుంచి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో మండల ప్రధానకార్యదర్శి కుక్కల మాధవరావు, మండల బీసీసెల్ అధ్యక్షుడు బూసా సత్యనారాయణ రెడ్డి, మండల ఎస్సిసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి తడికల దావీదు, మాజీ సర్పంచ్ గంధం గోపాలకృష్ణ, దంసెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో నిత్యార్చన పూజలు




జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్ -జూలై 22 (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో తెల్లవారుఝామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాతసేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు బారులుదీరి స్వామివారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల హనుమద్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు స్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద బొర్రంపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వారు ఏర్పాటు చేసిన వైద్యశిబిరం ద్వారా పలువురు భక్తులు వైద్యసేవలు పొందారు. మద్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల, విరాళాల ద్వారా రూ 1,17,834/-లు సమకూరినది. సుమారు 1200 మంది భక్తులకు స్వామివారి నిత్యాన్నదాన సత్రం నందు అన్నప్రసాద వితరణ చేశారని దేవస్థానం కార్యనిర్వాహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

### అత్యాచారం కేసులో నిందితుడికి
# 10 సం.ల కారాగార శిక్ష

జంగారెడ్డిగూడెం -డివిజన్ ఇంచార్జ్ -జూలై 22 (శుభోదయం న్యూస్): పెనుగొండ మండలానికి చెందిన యువతిపై ప్రేమ పేరుతో బలవంతంగా శారీరక సంబంధానికి పాల్పడిన కేసులో నిందితుడు అంజూరి ప్రసన్న కుమార్ పై న్యాయస్థానం గట్టి తీర్పు ఇచ్చింది. అత్యాచార నేరం రుజువైనందున, ఈరోజు మంగళవారం (తేదీ) సాయంత్రం ఏలూరులోని ఐదవ అదనపు జిల్లా జడ్జి మరియు మహిళా కోర్టు న్యాయమూర్తి ఆర్.వి.వి.ఎస్. మురళీకృష్ణ నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, అలాగే రూ.5,000/- జరిమానా విధిస్తూతీర్పు వెల్లడించారని ఆ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు తెలిపారు.కేసు విషయాలు ఇలా ఉన్నాయి:పెనుగొండ మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బాధిత యువతి, చిన్ననాటి నుంచి వ్యవసాయ కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తోంది. సుమారు ఏడు సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన అంజూరి ప్రసన్న కుమార్ ప్రేమ పేరుతో ఆమెతో సన్నిహితమై, పెళ్లి చేసుకుంటానని మాటలతో నమ్మించి, ఆమెను బలవంతంగా శారీరక సంబంధానికి గురిచేశాడు. తర్వాత ఆమెను విస్మరించి గల్ఫ్‌కు పారిపోయినట్లు తెలుస్తోంది. బాధితురాలి నమ్మకాన్ని దోచుకున్న ఈ వ్యక్తి, తన తల్లిదండ్రుల సహకారంతో బాధితురాలిని పెళ్లి చేసుకోవడానికి నిరాకరించాడు.బాధితురాలి తండ్రి మరియు కుటుంబ సభ్యుల పరువు కాపాడే నామముతో వారి కుటుంబ సభ్యులు ఈ విషయం బయటకు రానీయకుండా ఒత్తిడి చేయగా, బాధితురాలు చివరికి పెనుగొండ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ. బి.మోహన్ రావు కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వి.వి.నాగేశ్వరరావు దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలుచేశారు. కోర్టు కానిస్టేబుల్ తిమ్మరాజు నాగబాబు, జిల్లా కోర్టు లైజని0గ్ ఆఫీసర్ ఏ.ఎస్.ఐ. ఎస్. ప్రదీప్ కుమార్ లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి సహకరించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ డి. వి. రామాంజనేయులు న్యాయస్థానంలో విజయవంతంగా వాదనలు వినిపించి, న్యాయం సాధించారు. ఈ కేసులో సాక్ష్యాలను పరిశీలించిన ఏలూరు ఐదవ అదనపు జిల్లా జడ్జి మరియు మహిళా కోర్టు న్యాయమూర్తి, అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాలపై న్యాయ విచారణ జరిపి, నిందితుడిపై నేరం రుజువైందని నిర్ధారిస్తూ ఈ తీర్పును ప్రకటించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జిల్లా వైద్యాధికారులు
## అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి




జంగారెడ్డిగూడెం -డివిజన్ ఇన్చార్జ్ - జూలై 22 (శుభోదయం న్యూస్): జిల్లాలో వైరల్ జ్వరాల కారణంగా ఎటువంటి మరణం సంభవించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా వైద్యాధికారులు, జిల్లాలోని ప్రాథమిక,సామజిక ఆరోగ్య కేంద్రాలు వైద్యాధికారులతో మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వంటి వైరల్ జ్వరాలు ప్రభలకుండా, వాటి బారిన ఎవరూ పడకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వైరల్ జ్వరాలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి తక్షణమే వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మలేరియా సోకిన గర్భిణీలకు వెంటనే చికిత్స అందించాలని, ప్రమాద పరిస్థితి వరకు వేచి ఉండకుండా వెంటనే దగ్గరలోని సామజిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఏమైనా మరణం సంభవిస్తే సంబంధింత వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో వైరల్ జ్వరాలు వ్యాప్తి అధికంగా ఉందని, వైరల్ జ్వరాలు ఎక్కువగా నమోదైన ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి ఆయా ఇళ్ల పరిసర ప్రాంతాలలో ప్రతీ ఇంటిని ఏఎన్ ఎం, ఆశా సిబ్బంది సందర్శించి ఫీవర్ సర్వే నిర్వహించి, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి గుర్తిస్తే వెంటనే వారిని ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగైన చికిత్స అందించాలన్నారు. వైరల్ జ్వరాలు నియంత్రణకు అవి వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసర ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ లేకుండా, మురుగునీరు లేకుండా చూడాలన్న అంశాలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లా వైద్య శాఖాధికారి, డివిజనల్ అధికారులు వైరల్ జ్వరాలు ఎక్కువగా నమోదైన గ్రామాలలోను, ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసి, పరిస్థితులను పరిశీలించాలన్నారు. దోమల నిర్మూలనకు ఫాగింగ్, మురుగుకాల్వలలో స్ప్రేయింగ్ చేయించాలని, మురుగు నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమల నిర్మూలనకు ఆయిల్ బాల్స్, గంబూషియా చేపలు వదలాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జె. అమృతం, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, ఎన్టీఆర్ ఆరోగ్య ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. రాజీవ్, జిల్లా మలేరియా నిర్మూలన అధికారి డా. ప్రసాద్, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ పై జంగారెడ్డిగూడెంలో నిరసన కార్యక్రమం




జంగారెడ్డిగూడెం -డివిజన్ ఇంచార్జ్ - జూలై 22 (శుభోదయం న్యూస్):రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుపై నిరసన మంగళవారంమధ్యాహ్నం రెండు గంటలకు జంగారెడ్డిగూడెం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల మరియు పట్టణ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం రోడ్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయరాజు మరియు మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ జెట్టి గురునాధరావు నాయకత్వంలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కంభం విజయరాజుమాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చూస్తే వణుకు పుడుతుందని వైఎస్ఆర్ నాయకులు పైన కార్యకర్తల పైన అరెస్టులు దాడులు చేయటం పరిపాటిగా మారిందని చంద్రబాబుకి పాలన చేతకాకపోతే గద్దె దిగాలని సూచించారు. జెట్టి గురునాథరావు మాట్లాడుతూ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ చేయడంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పార్టీ నాయకులను పార్టీ ప్రజా ప్రతినిధులను అరెస్టు చేసి కేసులు పెట్టి వైఎస్ఆర్ పార్టీని బలహీన పరచాలని చూస్తున్నారని అధికార కూటమి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా వైఎస్ఆర్ పార్టీ బెదరదు అని ఆయన అన్నారు మిథున్ రెడ్డి కడిగిన ముత్యం వల్లే బయటికి వస్తారని ఆయనపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని వెంటనే ఆయనను విడుదల చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర పట్టణ అధ్యక్షులు, కర్పూరం గౌరయ్య గుప్త, బి వి ఆర్ చౌదరి, ముప్పిడి శ్రీనివాసరావు, పిపిఎన్ చంద్రరావు, బత్తిని చిన్న, చిటికెన అచ్యుతరామయ్య, కుక్కల ధర్మరాజు, కురు రవి, నీకూరి కిషోర్, ఐజి,వీరవల్లి సోమేశ్వరరావు, కత్తి వసంత్, కిరణ్ కుమార్ జంగారెడ్డిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొల్లూరు గ్లోసం హైట్స్ అపార్ట్మెంట్ నుండి రింగ్ రోడ్డు వరకు రెండు కోట్ల రూపాయల అంచనా వేయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్లోసం హైట్స్ అపార్ట్మెంట్ నుండి రింగురోడ్డు వరకు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించి తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకు స్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ షాపింగ్ మాల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించిన శక్తి టీం బృందం.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని సబ్ ఇన్స్పెక్టర్ ధనమ్మ తెలియజేసారు. శక్తి టీం మహిళా పోలీసుల ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్ నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి 100,112,1930 నంబర్లపై అవగాహన కల్పించారు.ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. అత్యవసర సమయంలో ఒకే (%యూూ%) బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం చేరుతుంది. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు.ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకోవడం చాలా అవసరం. అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని" మన భద్రత మన చేతుల్లోనే ఉంది" అని తెలియజేశారు.

## బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని మార్గదర్శకులుగా మారుదాం : ఎరిక్షన్ బాబు




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో జీరో పావర్టీ - పి 4 విధానంపై అవగాహన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... జీరో పావర్టీ - పీ4' విధానం అనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చే ఆంధ్రప్రదేశ్లో 2047 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమని, స్వర్ణాంధ్ర-2047 దీర్ఘకాలిక లక్ష్యంలో భాగంగా, పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్షిప్ (పి 4) మోడల్ ద్వారా అమలు చేయబడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పేద వర్గాల ప్రాంతాలను తనకు నివేదిక ఇస్తే వాటిని దత్తత తీసుకుని వారి జీవన ప్రమాణాల అభివృద్ధికి సహకరిస్తానని అధికారులకు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ, రాజకీయ, వివిధ వర్గాల పెద్దలు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని మార్గదర్శకులుగా మారాలని పిలుపునిచ్చారు.

# పొలం పిలుస్తుంది

త్రిపురాంతకం మండల రిపోర్టర్ గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్ ): త్రిపురాంతకం మండలం




లోని అన్నసముద్రం మేడపి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సంగ మహేశ్వర్ రెడ్డి ముందుగా గ్రామలలో సాగు చేసిన ప్రధాన పంటలను క్షేత్ర పర్యటన చేసి రైతులకు పలు సూచనలు చేసారు. ప్రతి రైతు తప్పనిసరిగా భీమా కింద చొప్పున పంటల భీమా చేసుకోవాలని తెలిపారు.అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ది పొందని రైతులు రైతు సేవా కేంద్రం నందు దరఖాస్తు ఈ నెల 23వ తేది లోపల చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న రైతులకు కౌలు రైతు కార్డులు తీసుకొని రైతులతో వివరించడం జరిగినది. కౌలు రైతు కార్డు వలన రైతులలో పంట నమోదు చేపించవలసిందిగా కోరడం అయింది అదేవిధంగా ఎరువులు రైతులు కావాల్సిన వారు గ్రామ వ్యవసాయ సహాయకున్ని వద్దకు ముందుగా నమోదు చేసుకోవాల్సిందిగా వివరించడం జరిగినది. మన వ్యవసాయ శాఖ తరపున ఇంకా ఎవరికైనా మని కిట్స్ ద్వారా కందులు వరి మినుములు విత్తనాలు కావాల్సిన వారికి సప్లై చేయబడును. ఇందులో భాగంగా రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీ వారు పాల్గొని పంటలకు పంటల బీమా చేయించి పంట నమోదు చేపించవలసిందిగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సంగమహేశ్వర్ రెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు లాలు నాయక్ మురళి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎగువ చెర్లోపల్లి చిలక చర్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్) ప్రకాశం జిల్లా దోర్నాల మండలం :22.07.2025 న దోర్నాల మండలం లోని ఎగువ చెర్లోపల్లి మరియు చిలకచర్ల గ్రామ లలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా




సహాయ వ్యవసాయ సంచాలకులు (రె), యర్రగొండపాలెం వారు శ్రీయుత ఈ. వెంకట రమణ గారు,పాల్గొని రైతులకు పత్తి పంట పై ఎరువుల యాజమాన్యం, సూక్ష్మ పోసకాల యాజమాన్యం, సస్య రక్షణ చెర్యలు గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకలైన ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, మినికిట్స్, కౌలు రైతులకు %జజ=జ% కార్డు ల గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పట్టు పరిశ్రమ %యూ%, మార్కెటింగ్ శాఖ వారు, మరియు ఎగువ చెర్లోపల్లి చిలక చర్ల గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై చెంచు గిరిజనులకు అవగాహన సదస్సు



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం దోర్నాల శివసదనలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమానికి మండల సిడిపిఓ వి కమల కుమారి హాజరై మాట్లాడుతూ దోర్నాల మండలం ను ప్రభుత్వం సంపూర్ణ పోషణ ప్లస్ అమలు చేస్తుంది ఈ పథకం కింద గర్భిణీలకు బాలింతలకు నెలకు 25 గుడ్లు ఐదు లీటర్ల పాలు మూడు కేజీల బియ్యం ఒక కేజీ కందిపప్పు 1/2 కేజీ ఆయిల్ ప్యాకెట్ రెండు కేజీలు మల్టీ ఆట రాగి పిండి కేజీ బెల్లం 1/2 కేజీ ఖర్జూరాలు 1/2 కేజీ చిక్కిలు 1/2 కేజీ అలాగే 7 నెల బిడ్డ కాడ నుంచి బాలామృతం రెండున్నర కేజీల కోడిగుడ్లు 30 పాలు ఆరు లీటర్లు ప్రభుత్వం అందిస్తుంది అలాగే ఫ్రీ స్కూల్ పిల్లలకి బియ్యం 75 గ్రాములు కందిపప్పు 15 గ్రాములు నూనె ఐదు గ్రాములు వీటితో వంట వండి భోజనం పిల్లలకు పెడతారు అలాగే స్నాక్స్ గా ప్రతిరోజు ఉదయం ఉడికించిన గుడ్డు లేదా 200 %ఎశ్రీ% పాలు ప్రభుత్వం అందిస్తుంది ఇవన్నీ ప్రభుత్వం నుండి మీరు పొందుకోవాలి అంటే ముందుగా పోషణ ట్రాకర్ బాల సంజీవని వీటిలో ఆన్లైన్ ఎక్కించుకుంటేనే ఇవన్నీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించగలరని సిడిపిఓ కమల కుమారి తెలియజేయడం జరిగింది అలాగే చింతల వీఆర్వో వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రైస్ కార్డులని అప్లై చేసుకునే అవకాశం ఇచ్చింది అలాగే మీ యొక్క రేషన్ కార్డులలో పిల్లలు ఎవరైనా ఎక్కడ ఉంటే రైస్ కార్డులో చేర్చుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది కనుక ఈ యొక్క అవకాశాన్ని ఎవరైతే అర్హులు ఉన్నారో వారందరూ కూడా వినియోగించుకోవాలని అలాగే ఆధార్ కార్డులు లేనటువంటి వారికి పుట్టిన తేదీ సర్టిఫికెట్లు లేకుండానే డొమిసిల్ సర్టిఫికెట్ల ద్వారా ఆధార్ కార్డులు ఐటిడిఏ వారి సహకారంతో ఆదర్శ సమస్త ఆధ్వర్యంలో చేపిస్తున్నారు కనుక ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా వినియోగించుకోవాలని చెంచు గిరిజనులకి విఆర్ఓ వెంకటయ్య తెలియజేయడం జరిగింది. అలాగే ఈ యొక్క కార్యక్రమంలో ఆదర్శ స%శీ% స్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అడివి కరుణాకర్ ఆదర్శ సమస్త



అగ్రికల్చరల్ స్పెషలిస్ట్ జి ప్రసాద్ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ డి సామ్యూల్ బి కోటేశ్వరరావు బి వెంకటేశం డి దావీదు కుమార్ అలాగే 70 మంది చెంచు గిరిజనులు ప్రభుత్వ పథకాలపై శిక్షణ కార్యక్రమానికి హాజరవడం జరిగింది

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించిన షేక్ హాజీ గౌస్



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు మరియు తెలుగుదేశం మండల అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు సూచనలతో 266బూత్ పరిధిలో ఇంటింటికి కరపత్రాల ద్వారా ప్రచార కార్యక్రమాన్ని షేక్ హాజీ గౌస్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న!బూత్ కమిటీ ఇంఛార్జి యస్. డి ఖాదర్ బాష, కోన చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ కాలేజీ దూబగుంట్లలో నిర్మించాలి : సిపిఎం డిమాండ్




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):త్రిబుల్ ఐటీ కాలేజీ పామూరు మండలం దూబగుంట్ల గ్రామంలో శంకుస్థాపన చేసిన ప్రాంతంలో తిరిగి నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ హానీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం కార్యవర్గ సమావేశం సుందరయ్యభవనములో సయ్యద్ గౌస్ బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ రాజకీయాలు మారినప్పుడు మండలానికి వచ్చిన అభివృద్ధి పనులు మారిపోతున్నయని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పామూరు మండలం దూబగుంట్ల గ్రామంలో త్రిబుల్ ఐటీ కాలేజ్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. స్థాపన అనంతరం వెంటనే పనులు పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు చేసిన విషయం తెలిసింది. అప్పటి ఎమ్మెల్యే కదిరి బాబురావు ఆధ్వర్యంలో పనులు జరగకపోవడం దురదృష్టకరం. అదే సమయంలో టిడిపి ప్రభుత్వం పోయి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం కనిగిరి నియోజకవర్గం నుండి బుర్ర మధుసూదన్ యాదవ్ గెలుపొందాడు. ఆయన ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు చేసిన భూమి పూజను రద్దుచేసి కనిగిరి మండలం బల్లిపల్లి ప్రాంతంలో నిర్మించేందుకు బుర్ర మధుసూధన ప్రయత్నం చేశాడు. అప్పటినుండి నేటి వరకు ఎక్కడ నిర్మించాలని అధికారులకు అంతు పట్టడం లేదు. పేద విద్యార్థుల విద్యకు రాజకీయం చేయటం సరైనది కాదని హానీఫ్ ఆరోపించారు. రాజకీయాల అతీతంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో దూబగుంట ప్రాంతంలో భూమి పూజ నిర్మించాలని అక్కడే తిరిగి నిర్మాణం చేపట్టాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హనీఫ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టారు. ఈ ప్రచారంలో త్రిబుల్ ఐటీ కాలేజీ గురించి కూటమి ప్రభుత్వం ఎందుకు మాట్లాడటం లేదని గుర్తుకు రావటం లేదన్నారు. ఇప్పటికైనా పామూరు మండలం నాయకులు త్రిబుల్ ఐటీ గురించి మాట్లాడాలని గుర్తు చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, పాదయాత్ర చేపట్టి అంచలంచలుగా పోరాటాల నిర్వహిస్తామని సిపిఎం సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఖాదర్ బాషా, బి నాగేశ్వరరావు, ఎం విటల్ రావు, నేను పాల్గొన్నారు. ఫోటో రెండు సమావేశంలో మాట్లాడు తున్న సయ్యద్ హనీఫ్.

సమావేశంలో మాట్లాడు తున్న సయ్యద్ హనీఫ్.

## గంజాయి రహిత పామూరు మండలంగా సిఐ భీమా నాయక్ చర్యలు



**పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఈ సందర్భంగా పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ గారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ గార్ల ఆదేశాలతో పామూరు సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలలో గంజాయి వినియోగంపై ఉక్కు పాదం మోపనున్నట్లు ఆయన తెలిపారు.గంజాయి కలిగిఉన్న, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోబడుతుందని ఆయన హెచ్చరించారు. గంజాయి ,మత్తు పదార్థాలకు అలవాటు పడి మీ కుటుంబాలను,మీ భార్య బిడ్డలను వీధుల పాలు చేయవద్దని ఆయన హెచ్చరించారు. మీ మీ ప్రాంతాలలో ఎవరైనా గంజాయి అమ్మటం గానీ వినియోగించడం కానీ చేస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పామూరు ఏఎస్ఐ షేక్ జిలాని భాష, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.**

శుభోదయం
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
జనరల్ న్యూస్
బుధవారం - 23 - జూలై - 2025

## సుపరిపాలన తొలి అడుగు సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి పాల్గొన్న బోయల్ల నారాయణరెడ్డి



పామూరు మండల రిపోర్టర్ (బండి రమేష్ శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చంద్రశేఖరపురం మండలం ఉప్పలపాడు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వాలు చేస్తున్న పథకాలు వివరిస్తూ ఆర్థిక ప్రయోజనం పొందిన లబ్ధిదారులతో జిపిఎస్ లొకేషన్ షేర్ చేస్తూ ముందుకు సాగారు. సి ఎస్ పురం మాజీ సింగిల్ విండోస్ చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి , సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకట రెడ్డి , టిడిపి అధ్యక్షులు బోయిన వెంకటేశ్వర్లు మరియు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు మెంటా



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): బూత్ 276 లో కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి గారి ఆదేశాలతో పామూరు మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు సూచనలతో సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమం లో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ టీడీపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి వివరిస్తున్న జిపిఎస్ లొకేషన్ షేర్ చేస్తూ ముందుకు సాగిన టిడిపి తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు మెంటా నరసింహారావు ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ మొగులూరు మధు, తదితరులు పాల్గొన్నారు.

## మండల సొసైటీ అధ్యక్షుడు గా ఎన్నికైన ఉప్పలపాటి ని సన్మానించిన మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో పామూరు మండల సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికైన ఉప్పలపాటి హరిబాబును మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు వి.వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, కన్వీనర్ తోట రమేష్ , పెదపాటి మాల్యాద్రి,ఆకుల మోహనరావు, డివి నారాయణ, బి స్ రంగారెడ్డి,అంజయ్య, నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చేయూత తాత వెంకటేశ్వర్లు




(శుభోదయం న్యూస్) బాపట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ముత్తాయపాలెం నందు చదువుచున్న 49 మంది విద్యార్థులకు దాత తాత వెంకటేశ్వర రావు కుటుంబం తరపున వారి కుమారుడు తాత. కోటేశ్వరరావు ఐదు రకాల నోట్ పుస్తకాలు, పెన్ను, పెన్సిళ్లు అందజేసినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి దాత వెంకటేశ్వరరావు పేద విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని దాతల సహాయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపినారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు రమాదేవి, వందనకుమారి, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాపట్ల పురపాలక సంఘం జిల్లాలోని మొట్టమొదటి స్థానం



(శుభోదయం న్యూస్): బాపట్ల పురపాలక సంఘం,స్వచ్ఛ భారత్-స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా చెత్త రహిత పట్టణాలలో బాపట్ల జిల్లాలో బాపట్ల పురపాలక సంఘం మొదటి స్థానం సాధించింది.అదే విధంగా రాష్ట్ర స్థాయిలో 28 స్థానంలో నిలిచింది. అందులకు కృషిచేసిన పట్టణ ప్రజలకు మునిసిపల్ కమిషనర్ .జి.రఘునాథరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. బాపట్ల జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ వారైన . జె వెంకట మురళి ఆదేశాలతో బాపట్ల శాసనసభ్యులు .వేగేశన నరేంద్ర వర్మ సారధ్యంలో పట్టణాన్ని మరింత పరిశుభ్రతగా ఉంచే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.ప్రధానంగా ప్రజలు చేయవలసిన అంశాలను కమిషనర్ వెల్లడించారు.తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలను వేరు చేయడం, చెత్తను రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వేయకుండా డ్రైనేజీలలో వేయకుండా, వారి నివాసాలలో ఉంచుకొని పారిశుద్ధ్య కార్మికుల కు విధిగా అందజేసే విధంగా అవగాహన కల్పించామన్నరు. అదేవిధంగా పట్టణంలో పూర్తిస్థాయిలో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించకుండా బాపట్ల పురపాలక సంఘానికి సహకరించి ప్లాస్టిక్ రహిత బాపట్లగా తీర్చిదిద్దుకోవల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా ఉండటం దానివల్ల ఎదురయ్యే దుష్పరిమాణాల గురించి ప్రజలకు అవగాహన కనిపించడం ద్వారా కొంతమేర విజయం సాధించామన్నారు. సదరు పరిశుభ్రత నియమాలను పాటించడం ద్వారా పట్టణాన్ని మరింత స్వచంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరి కృషి అవసరమని కమిషనర్ అన్నారు.

## అద్దంకి బ్రాంచ్ కెనాల్ పైవ్ బ్రిడ్జి కూల్చివేత.



శుభోదయం న్యూస్ బల్లికురవ : స్థానిక మండల పరిధిలోని బల్లికురవ అద్దంకి రహదారి నందు వల్ల పల్లి గ్రామ సమీపంలో ఉన్న అద్దంకి బ్రాంచ్ కెనాల్ మంగళవారం కూల్చివేశారు. 1967 వ సంవత్సరంలో నిర్మించిన పురాతన వంతెన కావడంతో నూతన వంతెన నిర్మించడానికి ఈ వంతెన కూల్చివేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. మానవ నిర్మాత మహాసాగరం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రారంభించిన అనంతరం కుడి కాలవను 1976 ఆగస్టులో ప్రారంభించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ వంతెన పై రాకపోకలు సాగాయి. నిత్యం గ్రానైట్ భారీ వాహనాలు తిరుగుతూ ఉండడంతో పురాతన వంతెనను కూల్చి నూతన వంతెనను నిర్మించి ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## బద్వేల్ బలిజ సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య జన్మదిన శుభాకాంక్షలు....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్ ): బద్వేల్ నియోజకవర్గంలో బద్వేల్ బలిజ సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య గారి పుట్టినరోజు సందర్భంగా బలిజ కుటుంబీకులు అలాగే జనసేన నాయకులు పాల్గొని కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో లకిడి విజయ్ మస్తాన్ బాబు జనసేన మురళి కొరపాటి సురేంద్ర చిన్ని సుబ్బారావు దగ్ధం నాగార్జున కొంకుల వెంకటరమణ పెద్ది సుధా సింగంశెట్టి సుధీర్ మనోజ్ మొదలైన వారు పాల్గొన్నారు..

## మన ప్రాణం మన సర్వస్వం జగన్మోహన్ రెడ్డి : వై వెంకట్రామిరెడ్డి





గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జులై 23 (శుభోదయం న్యూస్): కార్యకర్తల్లారా ఎవ్వరికీ భయపడవద్దండి మీకు అండగా నేనుంటాను మన ప్రాణం సర్వస్వం జగన్మోహన్ రెడ్డిని ఇది గుర్తుపెట్టుకోండి అంటూ వై వెంకట్రామిరెడ్డి కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగించారు మంగళవారం పామిడి పట్టణంలో ఇంటింటికి వంచన అనే కార్యక్రమంలో భాగంగా వేలాదిమంది కార్యకర్తలను ఉద్దేశించి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మన అధికారంలోకి వచ్చినంక మనల్ని ఉప్పు తిప్పలు పెట్టిన వారిపై రెడ్ బుక్ రాజ్యాంగంపై చర్యలు తప్ప ఉన్నారు మిథున్ రెడ్డిని అక్రమ కేసులు అరెస్టు చేశారని అభివృద్ధి వైపు దృష్టి పెట్టకుండా ప్రతీకార చర్యలు చేపట్టిందని ఇది ఎంతవరకు సబబు అన్నారు బూటకపు వాగ్దానాలతో అధికారం చేపట్టి ప్రజలను పెడుతున్నారని రాబోయే ఎన్నికల్లో సంస్థాగత ఎన్నికల్లో వైసీపీ రాష్ట్రమంతా విజయభేరి మోగిస్తుందని గుర్తుపెట్టుకోవాలని ఆయన హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజ సహకారం ఎంతో కీలకం

యరసానిగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత యాదగిరి.

:ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు సమాజ సహకారం అనగా గ్రామస్థులు, పెద్దలు, యువత, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని కట్టంగూర్ మండలం యరసానిగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత యాదగిరి అన్నారు. మంగళవారం యరసానిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామ యువత ఆకిటి వినోద్, ఆకిటి నవీన్, ఆకిటి మధు, భరత్ వారి కటుంబ సభ్యుల సహకారంతో వారి మాతృమూర్తి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు 20 వేల రూపాయల విలువ గల షూస్, సాక్స్ మరియు బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాకుండా ఉచితంగా పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫాంలు ఉచితంగా అందిస్తున్నదని, వీటికి తోడు సమాజసహకారం ఉంటే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమవుతాయని అన్నారు. దాతృత్వంతో 20 వేల రూపాయల విలువైన షూస్, సాక్స్, బ్యాగులతో పాటు విద్యార్థులకు స్నాక్స్ ను ఉచితంగా అందించిన ఆకిటి వినోద్ కుటుంబ సభ్యులకు పాఠశాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. దాతలు ఇదేవిధమైన సహకారం అందించడం ద్వారా విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు అందించడానికి తోడ్పడతాయని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుడిగెపాక శ్రీనివాస్, గాలి సంధ్యారాణి, శంకర్, తరాల పరమేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో పర్యటించిన సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న

-శివ ఆంజనేయ ఆలయ అభివృద్ధి పనులకు 50 లక్షల రూపాయలు

-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ పర్యవేక్షణలో

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి ఆదేశాల మేరకు ఉదయం

వాకింగ్ లో భాగంగా 4వ వార్డ్ నందు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అడ్వైజర్ ఎండి రహీం లక్కకుల సతీష్ వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ పర్యవేక్షణలో 4వ వార్డ్ నర్సింగయ్ పల్లి బాల్ నగర్ లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి 4వ వార్డులో పర్యటించి వార్డులో గల సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.నర్సింగయ్ పల్లి ప్రజలు శివ ఆంజనేయ ఆలయ అభివృద్ధి పనులకు 50 లక్షల రూపాయలు మంజూరు. చేసినందుకు, కొత్తగా సిసి రోడ్లు డ్రైనేజీ పనులు మంజూరు చేసినందుకు వనపర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి ప్రత్యకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే బాల్ నగర్ లో కొత్తగా సిసి రోడ్లు వేసినందుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి కి బాల్ నగర్ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.గతంలో 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కూడా ఏనాడూ కూడా మా ఇంటి దగ్గరికి వచ్చి మా సమస్యలను తెలుసుకోలేదు ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో మా సమస్యలను తెలుసుకొని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం మాకెంతో సంతోషంగా ఉందని వార్డు ప్రజలు తెలిపారు.వార్డులో ఇంకా ఇందిరమ్మ ఇండ్లు కరెంటు స్తంభాలు వీధిలైట్లు మురికి కాలువలు పెన్షన్లు రేషన్ కార్డులు లాంటి సమస్యలు ఇంకా ఉన్న మా దృష్టికి తీసుకువస్తే వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి దగ్గరికి వెళ్లి మీ సమస్యలను వారికి తెలియజేసి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ వనపర్తి జిల్లా ఆర్టిఏ మెంబెర్ ఎండి జహంగీర్ మాజీ కౌన్సిలర్ నక్క రాములు, ఎస్సీ సేల్ అధ్యక్షులు గంధం కృష్ణబాబు 1వ వార్డ్ ఇంచార్జ్ చుక్క రాజు, 2వ వార్డ్ ఇంచార్జ్ రంజిత్ కుమార్, 3వ వార్డ్ ఇంచార్జ్ ఆర్.బి రవి సాగర్, 3వ వార్డ్ ప్రెసిడెంట్ ఖాజా సలావుద్దీన్, 15వ వార్డ్ ఇంచార్జ్ రఘు యాదవ్, 16వ వార్డ్ ఇంచార్జ్ ఆవుల రాజేష్, 17వ వార్డ్ ఇంచార్జ్ ఎండి ముఖిద్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దిలీప్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జులై 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి. వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల పిలుపు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ప్రజా ప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తాం మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యాలయం లక్ష్మణాచారి భవనం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిబిబిఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులుఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుమల ప్రేమ్ కుమార్ ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దేశమనిఆంజనేయులుమాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లో కొట్టుమిట్టాడుతున్నాయని వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను సీజ్ చేయాలని.. ప్రైవేట్ విద్యాసంస్థలలో షూ, టై, బెల్ట్, పాఠ్యపుస్తకాల దందా పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 23 నాడు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని అంబేద్కర్ స్టాచ్ వద్ద బంద్ గోడపత్రికను ఆవిష్కరించి బందులు జయప్రదం చేయవలసిందిగా తల్లిదండ్రులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులుఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు జిల్లా అధ్యక్షుడు మధు గౌడ్, ఉపాధ్యక్షుడు శివ ప్రసాద్, లక్ష్మణ్,

## స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి జిల్లా పంచాయతీ అధికారి వినతిపత్రం అందించిన సాధన కమిటీ

ప్రతినిధులువికలాంగులకు రాబోయో "స్థానిక సంస్థల్లో చత్తీస్ఘడ్, రాజస్థాన్ మరియు తమిళనాడు రాష్ట్రల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించెవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిపార్స్ చేయాలని %ణూూ% ను ఈరోజు స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ నాగర్ కర్నూల్ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్ని అందజేసింది.ఈ వినతిపత్రంలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్లు మరియు జిల్లా పరిషత్లలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలనా వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలవుతాయని %ణూూ% దృష్టికి తీసుకెళ్ళారు. వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు తదితర పథకాలు కోట ప్రకారం పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని, వికలాంగులు ప్రత్యక్షంగా పాలనా వ్యవస్థలో భాగస్వాములుకావడం వల్ల తమ సమస్యలు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాదం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకుని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ జిల్లా ను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాజశేఖర్ . నాగర్ కర్నూల్ నియోజకవర్గం కన్వీనర్ బిమ్ సాగర్. కొల్లాపూర్ నియోజకవర్గం కన్వీనర్ బాలపిర్ బలమూరు మండలం కన్వీనర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి మాతృమూర్తి సింగిరెడ్డి తారకమ్మ వర్ధంతిఆత్మవిశ్వాసానికి,పట్టుదలకు ప్రతీక సింగిరెడ్డి తారకమ్మ

:మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాతృమూర్తి సింగిరెడ్డి తారకమ్మ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన వ్యవసాయ క్షేత్రము లో వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించిన ఘనంగా నివాళులు అర్పించారు. పట్టుదలకు ఆత్మవిశ్వాసానికి మారు పేరు తారకమ్మ అని కుటుంబ విలువలు కాపాడుతూ తమ బిడ్డలను ప్రయోజకులను చేసి సమాజసేవకు ఉపక్రమించిన వీరవనిత తారకమ్మ అని దశాబ్దాల కల తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన మాహా నాయకుడు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాతృమూర్తిగా వారు చరిత్రలో నిలిచిపోతారని బిఆర్ఎస్ శ్రేణులు కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పలుస. రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్ గంధం.పరంజ్యోతి మాజీ కౌన్సిలర్స్,నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

### బంగాళాఖాతంలోకి ప్రవేశించిన 'విఫా'..
# ఏపీలో భారీ వర్షాలు



విశాఖపట్నం: మరో 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. "విఫా" తుఫాన్.. చైనా, హాంకాంగ్‌లో బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే.. "విఫా" తుఫాను అవశేషం... తీరం దాటిన తర్వాత బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. క్రమేపీ బలపడుతుందని ఐఎండీ అంచనా వేసింది. వచ్చే మూడు రోజులు ఏపీలో విస్తారంగా వర్షాలు, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. అల్లూరి సీతారామరాజు జిల్లా, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం తీరం వెంబడి గంటకు 60 కి.మీ గరిష్ఠ వేగంతో గాలులు వీస్తాయని.. మత్స్యకారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. గత 24 గంటల్లో గుంటూరు, మాచర్ల, నర్సీపట్నంలో 7 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది.

### "నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు.. విడుదల అవుతారు"
## అంటూ కేఏ పాల్ సంచలన ప్రకటన





ఢిల్లీ: యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ గురించి గ్లోబల్ పీస్ ఇనిషియేటివ్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేఏ పాల్ సంచలన ప్రకటన చేశారు. యెమెన్‌లోని సనా నుంచి పలువురితో కలిసి ఆయన వీడియో రూపంలో మాట్లాడారు. నిమిష ప్రియ మరణశిక్ష రద్దయిందని కేఏ పాల్ ప్రకటించారు. యెమెన్, భారత్ ప్రతినిధులు జరిపిన చర్చల వల్ల ఇది సాధ్యమైందని చెప్పారు. గత పది రోజులుగా నాయకులు రాత్రింబవళ్లు కృషి చేశారని పేర్కొన్నారు. "నిమిష ప్రియ మరణశిక్ష రద్దు కావడానికి కృషి చేసిన నాయకులందరికీ నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. దైవానుగ్రహం వల్ల ఆమె త్వరలోనే విడుదలై భారతదేశానికి వస్తారు. నిమిషను తీసుకురావడం కోసం దౌత్యవేత్తలను పంపడానికి సిద్ధంగా ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని కేఏ పాల్ చెప్పుకొచ్చారు.

భారత విదేశాంగ శాఖ ఏమంది?

ఈ విషయంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటికే స్పష్టతనిచ్చింది. నిమిష ప్రియకు మద్దతుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వివరాలను వెల్లడించింది. ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. యెమెన్‌లో ప్రియ కుటుంబానికి సాయం చేయడానికి %వీజూూ% ఒక న్యాయవాదిని నియమించిందని తెలిపారు. షరియా చట్టం కింద క్షమాభిక్ష లేదా క్షమాపణ కోరే మార్గాలను కూడా అన్వేషిస్తున్నట్లు పేర్కొన్నారు. "ఇది చాలా సున్నితమైన విషయం, భారత ప్రభుత్వం ఈ కేసులో అన్ని రకాలుగా సాయాన్ని అందిస్తోంది. మేము న్యాయ సాయాన్ని అందించాము. ఆమె కుటుంబానికి సాయం చేయడానికి ఒక న్యాయవాదిని కూడా నియమించాము. ఈ సమస్యను పరిష్కరించడానికి స్థానిక అధికారులతో, అలాగే కుటుంబ సభ్యులతో కూడా సంప్రదింపులు జరుపుతున్నాము. యెమెన్‌లోని స్థానిక అధికారులు ఆమె మరణశిక్ష అమలును వాయిదా వేశారు" అని జైస్వాల్ చెప్పారు. గ్రాండ్ ముఫ్తీ షేక్ అబూబకర్ అహ్మద్ కూడా ఈ కేసులో జోక్యం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. హత్యకు పాల్పడి మరణశిక్షకు సిద్ధంగా ఉన్న 37 ఏళ్ల నిమిష ప్రియ విడుదలకు యెమెన్‌లోని సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. తన చర్చల తర్వాత, ఉరిశిక్ష వాయిదా పడినట్లు వార్తలు వచ్చాయని గ్రాండ్ ముఫ్తీ పేర్కొన్నారు. దీంతో నిమిష ప్రియ మరణశిక్ష వాయిదా పడడంలో అధికారిక దౌత్య ప్రయత్నాలతో పాటు మతపరమైన ప్రభావం కూడా ఉండవచ్చని తెలుస్తోంది. గ్రాండ్ ముఫ్తీ మాట్లాడుతూ.. "ఇస్లాంలో మరణశిక్షకు బదులుగా దియా (పరిహారం) ఇచ్చే పద్ధతి కూడా ఉంది. నేను వారికి దియాత్‌ను అంగీకరించాలని అభ్యర్థించాను. నా అభ్యర్థనను అంగీకరించాలా? వద్దా? అనే దానిపై చర్చలు జరుగుతున్నాయి. ఇప్పుడు కొన్ని రోజులు వాయిదా పడింది" అని అన్నారు.

### క్యాబినెట్ రేస్.. ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేలైన
## ఈ ఇద్దరిలోనూ మంత్రి పదవిపై ఆశలు



అమరావతి: కూటమి ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ. ఇప్పుడు అందరి నోటా వినిపిస్తున్న మాట. క్యాబినెట్ షఫ్లింగ్ ఎప్పుడో.. ఎంతమందిని తప్పించి..మరెంతమంది కొత్తవారిని తీసుకుంటారో తెలియదు కానీ..మంత్రివర్గ విస్తరణ జరిగితే తమకు బెర్త్ పక్కా అంటూ ఊహల్లో తెలియాడుతున్నారు ఆశావహులు. ఉమ్మడి కడప జిల్లా నుంచి ఇద్దరి పేర్లు క్యాబినెట్ రేసులో సౌండ్ రీసౌండ్ చేస్తున్నాయ్. మొదటి ప్రయత్నంలోనే గెలిచి ఫైర్ బ్రాండ్ లీడర్‌గా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఒకరు అయితే..మరొకరేమో పార్టీకి వీర విధేయుడు పుట్టా సుధాకర్‌యాదవ్. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప అంటే విడిపోయిన నాలుగు జిల్లాలు ఉమ్మడి రెండు జిల్లాలకు కలిపి కొత్తగా ఎమ్మెల్యే అయిన రాయచోటి శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మొదటి విడతలో మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నాలుగు జిల్లాలకు కలిపి ఒకరే మంత్రిగా ఉండటాన్ని కొంతమంది పెద్దలు పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లడంతో విస్తరణలో మరొకరికి అవకాశం ఇస్తామన్నారని టాక్. దీంతో ఉమ్మడి కడప జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేరు మంత్రివర్గ విస్తరణలో ప్రముఖంగా వినిపిస్తోంది. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా పనిచేసిన పుట్టా..మైదుకూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లోని టీడీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయ్. శ్రీవారి సేవతో పాటు సమాజసేవ చేసి చంద్రబాబుకు నమ్మినబంటుల ఉంటున్నారు. పైగా ఉమ్మడి కడప జిల్లాలో ఒకే ఒక బీసీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఆర్థికంగా, సామాజికంగా సేవా దృక్పథం కలిగిన వ్యక్తి కావడం పుట్టా సుధాకర్ యాదవ్‌కు కలిసి వచ్చే అంశాలు.

వైసీపీతో ఢీ అంటే ఢీ

ఇక మొదటి ప్రయత్నంలోనే కడప ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి హిస్టరీ క్రియేట్ చేశారు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి. మైనార్టీల కంచుకోటైన కడపలో గెలిచి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విప్ పదవిని కూడా దక్కించుకున్నారు. కడప నగరంలో ఓవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టడంతో పాటు..ప్రత్యర్థి వైసీపీతో ఢీ అంటే ఢీ అంటుండటం మాధవిరెడ్డికి కలిసొచ్చే అంశాలు. ఆమె ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కావడం..జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, మిగతా నేతల్లో సీనియర్లు ఎక్కువ. ఇది మాధవి రెడ్డికి కాస్త ఇబ్బందిగా మారొచ్చు. అయినా మంత్రి పదవి రేసులో కడప శివంగిగా పిలవబడే మాధవి రెడ్డి పేరు కూడా బలంగా వినిపిస్తోంది. మాధవిరెడ్డి భర్త కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికంగా బలవంతుడు కావడంతో పాటు నేరుగా చంద్రబాబు లోకేశ్‌తో టచ్‌లో ఉంటూ పొలిట్ బ్యూరో వ్యవహారాలు చక్కబెడుతుంటారు. మంత్రి పదవి వస్తే జిల్లాపై పట్టు పెంచుకోవడానికి అవకాశం ఉంటుందనే భావనతో భార్యకు మంత్రి పదవి తెచ్చుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట. కడప మహానాడు వేదికగా శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగం భార్యకు మంత్రి పదవి కోసమే అంటూ లోకల్ పార్టీలో టాక్. ప్రభుత్వ ఏర్పాటు అప్పుడే మాధవిరెడ్డికి మంత్రివర్గంలో చోటు దక్కుతుందని అనుకున్నారు. అప్పుడు కుదరలేదు. మహానాడు వేదికగా ఏకంగా సీఎం చంద్రబాబు మాధవిరెడ్డిని పొగడటంతో ఆమెకు బెర్త్ పక్కా అన్న ఊహాగానాలు ఎక్కువయ్యాయి. అయితే మంత్రిగా అవకాశం ఇవ్వాలనుకుంటే బీసీ కోటా లేకపోతే మహిళా కోటా.. ఇలా చూస్తే వీరిద్దరిలో ఒకరికి అవకాశం తప్పనిసరి. ఈ ఈక్వేషన్స్ నేపథ్యంలో మాధవిరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్‌లలో ఎవరికి అమాత్య యోగం వరించబోతుందో చూడాలి మరి.

# మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ ఫైర్



తాడేపల్లి: మంత్రి అచ్చెనాయుడు వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే డబ్బులు కావాలి.. ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్‌ను అమ్మాలి" అంటూ మాట్లాడడానికి సిగ్గులేదా అచ్చెన్నాయుడూ?" అంటూ ఆర్కే రోజా ట్వీట్ చేశారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చేటప్పుడు తెలియదా?. అప్పుడేమో ఓట్లు కోసం అడ్డమైన హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక ఇలా మాట్లాడమని మీ నాయకుడు చంద్రబాబు చెప్పారా?" అంటూ ఆర్కే రోజా ఎక్స్ వేదికగా నిలదీశారు.

అమలు చేయలేనప్పుడు హామీలు ఎందుకిచ్చారు?: విడదల రజిని

ఒక్క హామీని కూడా అమలు చేయకుండా సుపరిపాలనకు తొలి అడుగు అంటూ టీడీపీ వాళ్లు మాట్లాటం చాలా విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి విడదల రజిని ట్వీట్ చేశారు. చంద్రబాబు సంపద సృష్టిస్తా, సంక్షేమ పథకాలు అమలు చేస్తానని చెప్పారు. ఇప్పుడేమో అచ్చెన్నాయుడు ఆడబిడ్డ నిధి%-% పథకం అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్‌ను అమ్మాలంటూ మాట్లాడుతున్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయలేనప్పుడు ఎందుకు హామీలు ఇచ్చారు?" అంటూ విడదల రజిని ప్రశ్నించారు.

అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు దురదృష్టకరం: వరుదు కల్యాణి

"ఆడ బిడ్డల కష్టాలు తాను కళ్లారా చూశానని.. వారిని ఆ కష్టాల నుంచి బయట పడేయడానికి ఆడబిడ్డనిధి పథకం తీసుకువచ్చామని ఎన్నికల ముందు చంద్రబాబు ప్రతి సభలోనూ ప్రచారం చేశారు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికీ ప్రతి నెలా రూ.1,500లు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది ఇవ్వనే లేదు. ఇప్పుడేమో ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్‌ను అమ్ముకోవాలంటూ అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం" అంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు.

ఇది మంచి ప్రభుత్వమా చంద్రబాబూ?: పుష్పశ్రీవాణి

ఎన్నికల ముందేమో సంపద సృష్టిస్తాం, సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన తర్వాత సంక్షేమపథకాలు అమలు చేయలేమంటున్నారు. ఆడబిడ్డ నిధి-పథకం అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్‌ను అమ్ముకోవాలంటూ వ్యాఖ్యలు చేయడం మీకు తగునా అచ్చెన్నాయుడూ?. ఇది మంచి ప్రభుత్వమా చంద్రబాబూ?" అంటూ మాజీ మంత్రి పుష్ప శ్రీవాణి ఎక్స్ వేదికగా నిలదీశారు.

# 2024లో భారతీయులు చేసిన ఖర్చు ఇదీ!




భారతీయ కుటుంబాలు తమ పిల్లల విదేశీ విద్య కోసం 2024లో రూ.3,78,400 కోట్లు ఖర్చు చేశాయి. 2030 నాటికి ఇది రెండింతలు దాటి రూ.7,82,600 కోట్లకు చేరుతుందని లండన్ కు చెందిన పేమెంట్స్ కంపెనీ వైజ్, కన్సల్టింగ్ సంస్థ 'రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్' నివేదిక వెల్లడించింది. భారతీయులు విదేశీ విద్య కోసం జరిపే చెల్లింపులపై బ్యాంకులు వసూలు చేసే మారకపు రేటు ఫీజు, రుసుములు గత ఏడాది రూ.1,700 కోట్లుగా నమోద య్యాయి. ఏటా రూ.30 లక్షలు పంపే ఒక సాధారణ కుటుంబం ఈ చార్జీల కింద రూ.60,000%-%75,000 కోల్పోవాల్సి వస్తోంది.

రూ.75 వేల వరకు...

భారతీయులు విదేశీ విద్య కోసం జరిపే చెల్లింపులపై బ్యాంకులు వసూలు చేసే మారకపు రేటు ఫీజు, రుసుములు గత ఏడాది రూ.1,700 కోట్లు నమోదయ్యాయి. ఆరేళ్లలో ఇది రూ.4,300 కోట్లకు చేరవచ్చని అంచనా. ఈ చెల్లింపులలో 95% పైగా సంప్రదాయ బ్యాంకింగ్ మార్గాల ద్వారా విదేశాలకు చేరుతున్నాయి. విదేశీ కరెన్సీలో చెల్లింపులు జరిపినందుకుగాను బ్యాంకింగ్ సంస్థలు విదేశీ మారకపు రేటుపై 3%-%3.5% చార్జీ వసూలు చేస్తున్నాయి. లావాదేవీ పూర్తి కావడానికి 2%-%5 రోజుల సమయం పడుతోంది. ఏటా తమ పిల్లల చదువుల కోసం రూ.30 లక్షలు పంపే ఒక సాధారణ కుటుంబం ఈ చార్జీల కింద రూ.60,000%-%75,000 కోల్పోవాల్సి వస్తోంది. ఈ మొత్తంతో కొన్ని రోజులపాటు విద్యార్థులు రోజువారీ ఖర్చులు వెళ్లదీయవచ్చు. లేదా అదనపు కోర్సులు చేసేందుకు వెచ్చించవచ్చు.

### యూఎస్‌లో అనిశ్చితితో..

రిజర్వు బ్యాంకు లెక్కల ప్రకారం.. లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద విదేశీ విద్య కోసం భారతీయులు విదేశాలకు పంపిన డబ్బు ఈ ఏప్రిల్‌లో రూ.1,410 కోట్లు. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 21% తక్కువ. 2025 మొదటి నాలుగు నెలల్లో విదేశీ విద్యకు ఎల్ఆర్ఎస్ కింద చేసిన ఖర్చు మొత్తంగా 21% తగ్గి రూ.7,516 కోట్లకు చేరుకుంది. గత ఆగస్టు నుంచి ఏప్రిల్ వరకు.. తొమ్మిది నెలలుగా ఈ పథకం కింద విదేశాలకు పంపిన డబ్బు తగ్గుతూ వస్తోంది. ఇందుకు ప్రధాన కారణం అమెరికాలో అనిశ్చితి. ఎల్ఆర్ఎస్ కింద ప్రతి ఆర్థిక సంవత్సరంలో ప్రయాణం, విద్య, వైద్య చికిత్స, విదేశీ స్టాక్స్‌లో పెట్టుబడులు వంటి లావాదేవీల కోసం రూ.2.15 కోట్ల వరకు విదేశాలకు పంపడానికి ఆర్‌బీఐ అనుమతి ఇస్తోంది.

ప్రపంచ సగటు 6.62%

ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం 2024 జూలై%-%సెప్టెంబర్‌లో విదేశాలకు పంపే మొత్తంపై ఈ చార్జీల ప్రపంచ సగటు 6.62% ఉంది. అంతర్జాతీయ చెల్లింపులు చేయడానికి అయ్యే ఖర్చు మధ్యవర్తులు లేదా కరస్పాండెంట్ బ్యాంకుల సంఖ్యను బట్టి పెరుగుతుంది. రుసుములు, కార్యాచరణ జాప్యాలు ప్రతి దశలోనూ ఉంటాయి. ఈ ఖర్చులు, జాప్యాల వల్లే కేంద్ర బ్యాంకులు విదేశాలకు నగదు బదిలీ చేయడానికి డిజిటల్ కరెన్సీలకు శ్రీకారం చుట్టాయి. విదేశాల్లో ఉన్న పిల్లలకు గత ఏడాది విదేశీ విద్యకు అయిన వ్యయంలో నాలుగింట ఒక వంతు.. అంటే రూ.94,600 కోట్లను భారత్‌లోని కుటుంబ సభ్యులు బదిలీ చేశారు. మిగిలిన మొత్తాన్ని పార్ట్ టైమ్ ఉద్యోగాల ద్వారా సంపాదించిన మొత్తం, అలాగే ఉపకార వేతనాల ద్వారా విద్యార్థులు సమకూర్చుకున్నారు. ప్రస్తుతం 18 లక్షల పైచిలుకు భారతీయ విద్యార్థులు వివిధ దేశాల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఏడాది క్రితం ఈ సంఖ్య 13 లక్షలు మాత్రమే. విద్యార్థుల ప్రాధాన్యతలో యూఎస్, కెనడా, యూకే టాప్-3లో నిలిచాయి. వివిధ దేశాల్లో చదువుతున్న మొత్తం విద్యార్థుల్లో భారతీయుల వాటా 30%-%35% ఉంది. దశాబ్దం క్రితం ఈ సంఖ్య 11% మాత్రమే. విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఆరేళ్లలో 25 లక్షలు దాటొచ్చు.

# ఇంతకీ ఆ మూడున్నర గంటల మధ్య ఏం జరిగింది




న్యూఢిల్లీ,: పార్లమెంట్ వర్ష కాల సమావేశాలు ప్రారంభ కాగానే.. అధికార, విపక్షాల మధ్య వాడి వేడి చర్చ జరుగుతోందని అంతా భావించారు. కానీ ఈ సమావేశాలు ప్రారంభమైన తొలి రోజు ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. దీంతో ఆయన రాజీనామా చేయడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అనారోగ్య సమస్యల కారణంగానే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు జగదీప్ స్పష్టం చేశారు. కానీ ఉప రాష్ట్రపతి పదవికి ఆయన గుడ్ బై చెబుతారని ఎవరూ కలలో కూడా ఊహించ లేదు. దీంతో జగదీప్ రాజీనామాపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నేతల్లోపలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఎదుట ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడుతూ.. జాతీయ ప్రయోజనాల కోసం ఐక్యత అవసరమని స్పష్టం చేశారు. అలాగే ఈ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్, జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన, బిహార్‌లో ఎన్నికల వేళ.. ఓటర్ల నమోదు ప్రక్రియతోపాటు వివిధ అంశాలను చర్చించాలని నిర్ణయించారు. కానీ ఈ అంశాలపై తీవ్ర చర్చ జరుగుతుందన్న వేళ.. ఇలా ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ రాజీనామా చేయడం తీవ్ర ఆసక్తి నెలకొంది. అదీకాక.. ఈ సమావేశాలు ప్రారంభం అనంతరం చర్చలు, వాయిదాల పరంపర కొనసాగింది. అయితే జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో కాలిన నోట్ల కట్టలు బహిర్గతం కావడం.. ఆ తర్వాత ఆ అంశంపై భారత ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల కేరళ పర్యటనలో భాగంగా విద్యార్థులతో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడుతూ.. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందంటూ పెదవి విరిచారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. నాడు చేసిన ఈ వ్యాఖ్యలే.. నేడు ఆయన పదవికి గండం తెచ్చిపెట్టాయనే ఒక ప్రచారం అయితే సాగుతోంది. అదీకాక.. తొలి రోజు సమావేశాల్లో జగదీప్ చాలా హుషారుగా పాల్గొన్నారని పలువురు ఎంపీలు ఇప్పటికే స్పష్టం చేశారు. ఆయన సమీక్షలు సైతం నిర్వహించారని చెబుతున్నారు. అలాంటిది అంత ఆకస్మాతుగా తన పదవికి ఆయన ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందనే ప్రశ్నను ప్రతిపక్షాలు లేవనెత్తుతోన్నాయి. జగదీప్ ధన్ ఖడ్ అనారోగ్యం కారణంగానే రాజీనామా చేశారని పైకి చెబుతున్నప్పటికి కంటికి కనిపించని విషయం ఏదో దీని వెనుక దాగి ఉందనే అభిప్రాయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జైరామ్ రమేష్ వ్యక్తం చేశారు.

ఇక సోమవారం మధ్యాహ్నం జరిగిన బిజినెస్ అడ్వయిజరీ సమావేశానికి కేంద్ర మంత్రులు జేపీ నడ్డాతోపాటు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు హాజరయ్యారన్నారు. కానీ సాయంత్రం 4.30 గంటలకు బిజినెస్ అడ్వయిజరీ సమావేశం మళ్లీ జరిగింది. ఈ సమావేశానికి ఈ ఇద్దరు కేంద్ర మంత్రులు హాజరు కాలేదని కాంగ్రెస్ ఎంపీ వివేక్ తంకా వెల్లడించారు. ఆ సమయంలోనే ఏదో జరిగి ఉంటుందని సదరు ఎంపీ వివేక్ తంకా సందేహం వ్యక్తం చేశారు.